PRGI RNI : TGTEL/25/A5065

vaartha sandhya

# వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు

vaarthasadhya@gmail.com

epaper.vaarthasadhya.com

Published From : Rangareddy VOLUME : 01 Issue : 249 Thursday, 27-08-2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

Hyderabad, Mahbubnagar, Medak, Nalgonda, Nizamabad, Adilabad, Karimnagar, Warangal, Khammam, Bhadradri Kothagudem , Mahabubabad, Medchal--Malkajgiri, Yadadri Bhuvanagiri, Suryapet, Siddipet

విలేకరులు కావలెను!

మా వార్త సంధ్య పత్రిక మరియు వార్త సంధ్య టీవీ కోసం
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
గ్రేటర్ హైదరాబాద్ మరియు రంగారెడ్డి
జిల్లాలోని అన్ని డివిజన్, మండలాలలో కావలెను.

విద్య, వైద్య, ఆరోగ్య, సామాజిక,
రాజకీయ మరియు ప్రజా సమస్యలపై
పరిశోధనాత్మక వార్తల సేకరణ కొరకు
మండల స్థాయి విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

7369122101 vaarthasadhya@gmail.com

9951751662 epaper.vaarthasadhya.com

13-22/43, Plot No:203, VV Nagar Colony, Gaddiannaram, Ranga Reddy Dist. - Hyderabad, Telangana 500060



02

### ఇరాన్‌పై యూఎస్

## దొంగ దెబ్బ

- నాలుగు భారతీయ కంపెనీలు..
- ముగ్గురు భారతీయులపై ఆంక్షలు
- దిగుమతులకు సహకరించారంటూ ఆరోపణ



02


### స్టీల్త్ యాంటీ షిప్ క్రూయిజ్ మిస్సైల్‌ను

## పరీక్షించిన చైనా

- స్టీల్త్ టెక్నాలజీతో కొత్త యాంటీ షిప్ క్షిపణి పరీక్ష
- రాడార్ గుర్తింపును తగ్గించే బ్లాక్ కోటింగ్ ప్రత్యేకత
- శత్రు యుద్ధ నౌకల విధ్వంసమే ప్రధాన లక్ష్యం
- చైనా నౌకాదళ సామర్థ్యాలను మరింత పెంచనున్న ఆధునిక ఆయుధం

### సాగర్ నీళ్లపై ఏపీ అధికారుల

# దౌర్జన్యం



**తెలంగాణ నీటి హక్కులను కేంద్రం కాపాడాలి**

- నాగార్జునసాగర్ నుంచి ఏపీకి నీటి తరలింపుపై హరీశ్‌రావు ఆగ్రహం
- కేఆర్ఎంబీ అనుమతులు లేకుండానే కుడి కాలువకు నీటి విడుదల
- తెలంగాణ నీటి హక్కులను కాపాడడంలో ప్రభుత్వం విఫలమైందన్న విమర్శ
- త్రిసభ్య కమిటీ నిర్ణయానికి ముందే ఏపీ చర్యలపై ప్రశ్నలు
- కరువు పరిస్థితుల్లో నీటి మళ్లింపు సరికాదని వ్యాఖ్య
- ఏపీ అక్రమ నీటి తరలింపును కేంద్రం అడ్డుకోవాలని డిమాండ్

హైదరాబాద్

ఏపీవైపు నిండుగా పారుతున్న నాగార్జునసాగర్ కుడి కాలువ నీళ్లే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి సాక్ష్యమని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి హరీశ్‌రావు విమర్శించారు. కేఆర్ఎంబీ అంటే, త్రిసభ్య కమిటీ అంటే, తెలంగాణ ప్రభుత్వం అంటే ఏపీకి పట్టింపు లేదని తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఎక్స్ ద్వారా ట్వీట్ చేశారు. చాతగాని సీఎం ఉంటే ఒక రాష్ట్రం ఎలా నష్టపోతుందో కృష్ణా జలాల విషయంలో జరుగుతున్న పరిణామాలే నిదర్శనమని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్

-మిగతా 2 లో



### సముద్రంలో గల్లంతైన ఏడుగురు

## మత్స్యకారులు క్షేమం

- ఎట్టకేలకు కుటుంబాల్లో తొలగిన ఆందోళన..
- కోల్‌కతాలో సురక్షితంగా ఉన్నట్లు సమాచారం
- బోటులో సాంకేతిక సమస్యతో బెంగాల్ తీరానికి చేరుకున్న మత్స్యకారులు
- త్వరలో స్వస్థలానికి తీసుకురానున్నట్లు మత్స్యశాఖ వెల్లడి

అమరావతి :

సముద్రంలో వేటకు వెళ్లి గత కొంతకాలంగా ఆచూకీ లేకుండా పోయిన కోనసీమ జిల్లాకు చెందిన ఏడుగురు మత్స్యకారులు సురక్షితంగా ఉన్నట్లు మత్స్యశాఖ అధికారులు వెల్లడించారు. ఈ నెల 3వ తేదీన సముద్రంలో వేటకు వెళ్లిన వీరు తిరిగి స్వస్థలానికి చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మత్స్యకారుల ఆచూకీ కోసం అధికారులు కూడా గాలింపు చర్యలు చేపట్టారు. తాజాగా ఏడుగురు మత్స్యకారులు కోల్‌కతాలో సురక్షితంగా ఉన్నట్లు మత్స్యశాఖ అధికారులు గుర్తించారు. బోటులో సాంకేతిక సమస్య తలెత్తడంతో సముద్రంలో ప్రయాణం కొనసాగించడం సాధ్యం కాకపోవడంతో బెంగాల్ తీర ప్రాంతానికి చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో ఇన్నాళ్లుగా మత్స్యకారుల కుటుంబాలను

-మిగతా 2 లో

# నేపాల్‌లో జల ప్రళయం

**133 మంది భారతీయుల గల్లంతు**

- ఉత్తర నేపాల్‌ను ముంచెత్తిన మెరుపు వరద
- నేపాల్, టిబెట్ సరిహద్దుల్లో విలయం
- ఉప్పొంగిన భోటెకోశీ నది
- వరద నీటిలో కొట్టుకుపోయిన తీరప్రాంత గ్రామాలు, వంతెనలు
- 400 మంది పర్యాటకులు గల్లంతు, వీరిలో 291 మంది విదేశీయులు
- 13 జలవిద్యుత్ కేంద్రాలు, సబ్‌స్టేషన్లు ధ్వంసం
- నేపాల్ ప్రధాని బాలిన్ షాతో ప్రధాని మోడీ ఫోన్

**95 మంది మృతి**

టిబెట్ ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలు భోటెకోశీ నదిని ఉగ్రరూపం దాల్చేలా చేసి ఉత్తర నేపాల్‌లో పెను విషాదాన్ని మిగిల్చాయి. నేపాల్-టిబెట్ సరిహద్దు ప్రాంతాలను మెరుపు వరదలు ముంచెత్తడంతో ఇప్పటివరకు 95 మంది మృతి చెందగా, 500 మందికిపైగా గల్లంతయ్యారు. గల్లంతైన వారిలో 133 మంది భారతీయులు, 291 మంది విదేశీయులు ఉండటం ఆందోళన కలిగిస్తోంది. రసువా, నువాకోట్ జిల్లాల్లో గ్రామాలు, వంతెనలు, జలవిద్యుత్ ప్రాజెక్టులు వరద నీటిలో కొట్టుకుపోగా, సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పరిస్థితిపై నేపాల్ ప్రధాని బాలిన్ షా అత్యవసర సమీక్ష నిర్వహించగా, భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫోన్‌లో మాట్లాడి సహాయ సహకారాలపై హామీ ఇచ్చారు.

02



### పెట్టుబడులను ఆకర్షించేలా

# ఇన్వెస్ట్ తెలంగాణ

**ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలు**

- ప్రజాభవన్‌లో తక్షణమే ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలి
- అధికారులను ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశం
- మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఎస్ సంజయ్ జాజు సహా పలువురు

తెలంగాణను దేశ, విదేశీ పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలను వేగవంతం చేసింది. డిసెంబర్‌లో జరగనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్--2026 (ఇన్వెస్ట్ తెలంగాణ)' నిర్వహణ కోసం ప్రజాభవన్‌లో ప్రత్యేక వార్ రూమ్ ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సమ్మిట్‌కు ఆహ్వానించాల్సిన దేశీయ, అంతర్జాతీయ అతిథులకు ఆహ్వాన పత్రాల పంపిణీ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. గత గ్లోబల్ సమ్మిట్‌లో కుదిరిన అవగాహన ఒప్పందాల పురోగతిని సమీక్షిస్తూ, కొత్త పెట్టుబడులను ఆకర్షించేందుకు దేశవ్యాప్తంగా, విదేశాల్లో విస్తృత రోడ్‌షోలు నిర్వహించాలని ఆదేశించారు. సమ్మిట్ ఏర్పాట్లపై రోజువారీ సమీక్షలు నిర్వహిస్తూ నిర్ణయించిన గడువుల్లో అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.



02



### పేదల ఇండ్ల కోసం

## నిధులివ్వని కేంద్రం

- అయినా వెనక్కి తగ్గేది లేదు
- మార్చి 31 నాటికి పూర్తయిన ఇండ్లకు చెల్లింపులు
- ఇప్పటికే రూ.185 కోట్లు విడుదల
- 15,475 మందికి చివరి బిల్లులు జమ
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్

పేదల ఇండ్ల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి ఇవ్వలేదని రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పేదల ఇండ్ల కోసం కేంద్ర ప్రభుత్వం నిధులిస్తుందని ఆశతో ఎదురుచూశామని తెలిపారు. కేంద్రం నిధులివ్వకపోయినా వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. మార్చి 31 వరకు పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల చివరి బిల్లులను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టంగా

-మిగతా 2 లో



02

## పిల్లలను కనండి ప్లీజ్..

సింగపూర్ సర్కారు సంచలన ప్యాకేజీ..!

- ప్రతి బిడ్డకు రూ.55 లక్షలిస్తాం..
- జననాల రేటు పతనంతో అప్రమత్తమైన సింగపూర్ ప్రభుత్వం
- ప్రతి బిడ్డకు 17 ఏళ్ల వరకు రూ.55 లక్షల ఆర్థిక సాయం
- బేబీ బోనస్‌లు, చైల్డ్ కేర్ సబ్సిడీలు, అదనపు సెలవులు
- పిల్లలు ఉన్న కుటుంబాలకు ఇళ్ల కేటాయింపుల్లో ప్రత్యేక ప్రాధాన్యం
- డబ్బు కాదు.. జీవనశైలి మార్పులే అసలు సవాల్ అంటున్న నిపుణులు
- వృద్ధుల జనాభా పెరుగుదలతో భవిష్యత్తుపై ఆందోళన
- సంతానోత్పత్తి రేటు 0.87కు పడిపోవడంతో భారీ ప్రోత్సాహక ప్యాకేజీ

వార్త సంధ్య

# పేదల ఇండ్ల కోసం నిధులివ్వని కేంద్రం

మొదటి తరువాయి

ఉన్నా పేదల కోసం రూ.185 కోట్లు విడుదల చేశామని గుర్తుచేశారు. 15,475 మంది లబ్ధిదారుల ఖాతాల్లో చివరి బిల్లులు జమ చేసినట్టు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధుల కోసం ఏడాదిగా ఎదురుచూశామని, పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఒక్క రూపాయి కూడా కేంద్రం నుంచి విడుదల కాలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. 2014 నుంచి 2023 వరకు పదేండ్ల పాటు ఇండ్ల నిర్మాణం ఆగిపోవడంతో వాటి కోసం భారీ ఎత్తున డిమాండ్ ఉందని, ఆ మేరకు వాటిని మంజూరు చేయాలని అనేకసార్లు కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్టు గుర్తుచేశారు.
కేంద్రం నుంచి నిధులు వస్తాయనే నమ్మకంతోనే ఇప్పటి వరకు పూర్తయిన ఇండ్లకు సంబంధించిన చివరి బిల్లుల చెల్లింపును తాత్కాలికంగా నిలిపేసినట్టు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీని, కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ ను పలుమార్లు కలిసి విజ్ఞప్తి చేశారని తెలిపారు.. రాష్ట్రానికి కేంద్ర మంత్రి వచ్చిన సందర్భంలోనూ, రెండు వారాల క్రితం పార్లమెంటు సభ్యులతో కలిసి తాను స్వయంగా కేంద్ర మంత్రిని కలిసి విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు. అయినప్పటికీ కేంద్రం నుంచి సానుకూల స్పందన రాలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తించకపోయినా రాష్ట్ర ప్రభుత్వం నిర్వర్తిస్తుందని స్పష్టం చేశారు. బిల్లులు కోసం పేదలు ఎదురుచూస్తుంటే ఊరుకోలేమని తెలిపారు. అందుకే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకున్న 15,475 మంది లబ్ధిదారులకు రూ.185 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి వెల్లడించారు. మార్చి 31వ తేదీ నాటికి ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు చివరి బిల్లుల మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో గురువారం నాడు జమ అవుతాయని తెలిపారు. మిగిలిన వారికి కూడా విడతల వారీగా చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా పేదలకు సురక్షితమైన, గౌరవప్రదమైన నివాసం కల్పించే లక్ష్య సాధనలో కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూన్ 2న ఆదిలాబాద్‌లో ప్రారంభించారని, సెప్టెంబర్ 15లోగా వాటికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని వెల్లడించారు.

# సాగర్ నీళ్లపై ఏపీ అధికారుల దౌర్జన్యం

మొదటి తరువాయి

ప్రాజెక్టుపై మరోసారి ఏపీ అధికారులు దౌర్జన్యానికి దిగడం సిగ్గుచేటని విమర్శించారు. తెలంగాణ నీటిపారుదల శాఖ నిర్వహణలో ఉన్న సాగర్ డ్యామ్ నుంచి కేఆర్ఎంబీ అనుమతులు లేకుండానే ఏపీవైపు కుడి కాలువకు నీటిని విడుదల చేసుకోవడం దౌర్జన్యం కాదా?అని ప్రశ్నించారు. ఏపీ 47 టీఎంసీల నీటిని కోరిందనీ, దీనిపై చర్చించి నిర్ణయం తీసుకోవాల్సిన త్రిసభ్య కమిటీ సమావేశమే వాయిదా పడిందని తెలిపారు. నీటి కేటాయింపులపై ఎలాంటి నిర్ణయం రాకముందే కేఆర్ఎంబీ అనుమతులు లేకుండా, త్రిసభ్య కమిటీ నిర్ణయం కోసం కూడా వేచి చూడకుండా నీటిని తరలించే ధైర్యం ఏపీకి ఎలా వచ్చిందని ప్రశ్నించారు. అడ్డుకోవాల్సిన కేఆర్ఎంబీ ఎందుకు మౌనంగా ఉంటోందని నిలదీశారు. నీటి హక్కులను కాపాడాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. ఒకవైపు శ్రీశైలం నుంచి వెలిగొండ టన్నెల్ ద్వారా 11 టీఎంసీల నీటిని తరలిస్తున్నారని వివరించారు. ఇప్పుడు నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నీటిని తరలిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు నెలకొన్న సమయంలో ఇలా ఇష్టారీతిన నీటిని తరలించడం దుర్మార్గమని విమర్శించారు. ఇప్పటికే రెండేండ్లుగా కృష్ణా జలాల్లో తాత్కాలిక వాటాను సైతం వినియోగించుకోలేక తెలంగాణ నీళ్లను ఏపీకి ధారాదత్తం చేశారని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేనంత తక్కువ నీటి వినియోగం చేసి తెలంగాణకు తీరని ద్రోహం చేశారని విమర్శించారు. ఈ ఏడాది కూడా అదే తీరుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణకు దక్కాల్సిన ప్రతి చుక్క నీటినీ కాపాడాలనీ, ఏపీ నీటి తరలింపును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డికి తెలంగాణ నీటి హక్కులను కాపాడాల్సిన బాధ్యత లేదా?అని ప్రశ్నించారు. ఏపీ నీటి అక్రమ తరలింపు విషయంలో కేఆర్ఎంబీపై ఒత్తిడి తెచ్చి తెలంగాణ నీటి హక్కులను కేంద్రం కాపాడాలని డిమాండ్ చేశారు

# సముద్రంలో గల్లంతైన ఏడుగురు మత్స్యకారులు క్షేమం

మొదటి తరువాయి

వెంటాడుతున్న ఆందోళనకు తెరపడింది. వేటకు వెళ్లిన మత్స్యకారుల నుంచి సరైన సమాచారం అందకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. సముద్రంలో ప్రతికూల పరిస్థితులు ఎదురయ్యాయేమోనన్న భయాందోళనలు నెలకొన్నాయి. అయితే వారు సురక్షితంగా ఉన్నారని, ఎలాంటి ప్రాణాపాయం లేదని అధికారులు స్పష్టం చేయడంతో కుటుంబ సభ్యులు ఊపిరిపీల్చుకున్నారు.
బోటులో ఏర్పడిన సాంకేతిక సమస్య కారణంగానే మత్స్యకారులు తమ ప్రయాణ మార్గాన్ని మార్చుకుని బెంగాల్ తీరానికి చేరుకున్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయింది. వారిని సురక్షితంగా కుటుంబ సభ్యుల వద్దకు చేర్చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఏడుగురు మత్స్యకారులు క్షేమంగా ఉన్నారన్న సమాచారం తెలియడంతో వారి కుటుంబ సభ్యులు, బంధువుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారుల భద్రతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ అవసరమని స్థానికులు కోరుతున్నారు. మొత్తానికి రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడటంతో కుటుంబాల్లో ఊరట నెలకొంది.

# ఇరాన్‌పై యూఎస్ దొంగ దెబ్బ

- నాలుగు భారతీయ కంపెనీలు..
- ముగ్గురు భారతీయులపై ఆంక్షలు
- దిగుమతులకు సహకరించారంటూ ఆరోపణ



వాషింగ్టన్
ఇరాన్‌పై ఆర్థిక ఒత్తిడి పెంచే క్రమంలో నాలుగు భారతీయ కంపెనీలు, ముగ్గురు భారతీయులపై అమెరికా ఆంక్షలు విధించింది. ఈ చర్య ఆపరేషన్ ఎకనామిక్ అవుట్ క్యాస్ట్ అనే కొత్త ప్రచారంలో భాగంగా జరిగింది. ఈ కంపెనీలు, వ్యక్తులు ఇరాన్ పెట్రోలియం, పెట్రోకెమికల్ ఉత్పత్తుల దిగుమతులకు సంబంధించి సుమారు 119 మిలియన్ డాలర్ల వ్యవహారాల్లో పాల్గొన్నారని అమెరికా ఆరోపించింది. సదాశివ ఓవర్సీస్ లిమిటెడ్ సుమారు 69 మిలియన్ డాలర్ల విలువైన ఇరాన్ పెట్రోలియం ఉత్పత్తులను దిగుమతి చేసుకుందని, పీపీ సాఫ్ట్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రకృతిస్ ఇన్ ప్రా ఇంపెక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఒక్కొక్కటి సుమారు 25 మిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులను దిగుమతి చేసుకున్నాయని అమెరికా తెలిపింది. కస్టమ్స్ బ్రోకర్ పోర్టీజ్ పార్ట్‌నర్స్ ఎల్ఎల్‌పీ ఇరాన్ పెట్రోకెమికల్ ఉత్పత్తుల దిగుమతులకు సహకరించిందని ఆరోపణ. పీపీ సాఫ్ట్ టెక్ డైరెక్టర్ ప్రశాంత్ గార్గ్, పోర్టీజ్ పార్ట్‌నర్స్ భాగస్వాములు ఇంద్రిస్ మియా అష్రఫ్‌మియా షేక్, హరీష్ రామచంద్ర రంగీలపై కూడా ఆంక్షలు విధించారు. ఇరాన్ ఆదాయ వనరులను నరికేయాలనే లక్ష్యంతో అమెరికా ఈ చర్యలు తీసుకుంటోంది. ఇరాన్‌తో వ్యూహాత్మక సంబంధాలను భారత్ కలిగి ఉండటంతో ఈ పరిణామం దృష్టి సారించదగినదిగా మారింది.

# స్టీల్త్ యాంటీ షిప్ క్రూయిజ్ మిస్సైల్‌ను పరీక్షించిన చైనా

న్యూఢిల్లీ:
చైనా ఇటీవల వరుసగా ఆధునిక ఆయుధాల్ని పరీక్షిస్తోంది. తాజాగా స్టీల్త్ యాంటీ షిప్ క్రూయిజ్ మిస్సైల్‌ను పరీక్షించింది. ఇది బ్లాక్, రాడార్ అబ్సార్బింగ్ కోటింగ్ డిజైన్‌తో తయారైన క్షిపణి. అంటే, నల్లటి రంగుతో రాడార్లకు చిక్కకుండా, రహస్యంగా దూసుకెళ్లే క్షిపణి. ఈ తరహా క్షిపణులు రాడార్లకు చిక్కే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి.తాజాగా ప్రయోగించిన క్షిపణి గతంలో ప్రయోగించిన వైజే-18ఏ క్షిపణికి ఆధునిక వెర్షన్ అని సమాచారం. ఇది నౌకా విధ్వంసక క్రూయిజ్ క్షిపణి. అంటే, శత్రువుల యుద్ధ నౌకలపై దాడి చేయగలదు. సముద్రంలోని చైనా యుద్ధ నౌక నుంచి వర్టికల్ లాంఛ్ ప్యాడ్ ద్వారా ఈ క్షిపణిని పరీక్షించారు. ఇది అత్యాధునిక, నౌకా విధ్వంసక క్షిపణిగా నిపుణులు చెబుతున్నారు. ఈ క్షిపణిపై బ్లాక్ కోటింగ్ ఉండటం వల్ల ఇది రాడార్లు గుర్తించే అవకాశాన్ని తగ్గిస్తుంది. పైగా సముద్రంపై ప్రయోగించినప్పుడు లోతులో నీరు నల్లగా ఉంటుందని, అందువల్ల ఆ రంగులో ఈ క్షిపణి కలిసిపోతుందని చైనా ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. నౌక విధ్వంసక క్షిపణుల ప్రధాన లక్ష్యం శత్రువుల రాడార్లకు చిక్కకుండా ఉండటమే. అందుకోసమే దీనికి బ్లాక్ కోటింగ్ వేసినట్లు సమాచారం. 7,500 టన్నుల 052డీ టైప్ లేదా 12,000 టన్నుల 055 డిస్ట్రాయర్లను మోసుకెళ్లగలదు. ఇది సబ్‌సోనిక్ స్పీడ్‌తో ప్రయాణించగలదు. గతంలో ప్రయోగించిన వైజే-18ఏ క్షిపణి సగటున గంటకు 540 కిలోమీటర్ల వేగంతో వెళ్లగలదు. టార్గెట్ సమీపించిన తర్వాత మరింత వేగాన్ని పుంజుకుని గంటకు 966 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలదు. అయితే, తాజా క్షిపణికి సంబంధించిన శక్తి సామర్థ్యాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

# నేపాల్‌లో జల ప్రళయం

- -95 మంది మృతి
- -ఉత్తర నేపాల్‌ను ముంచెత్తిన మెరుపు వరద
- -నేపాల్, టిబెట్ సరిహద్దుల్లో విలయం
- -ఉప్పొంగిన భోటెకోశీ నది
- -వరద నీటిలో కొట్టుకుపోయిన తీరప్రాంత గ్రామాలు, వంతెనలు
- -400 మంది పర్యాటకులు గల్లంతు, వీరిలో 291 మంది విదేశీయులు
- -13 జలవిద్యుత్ కేంద్రాలు, సబ్‌స్టేషన్లు ధ్వంసం
- -నేపాల్ ప్రధాని బాలిన్ షాతో ప్రధాని మోడీ ఫోన్



న్యూఢిల్లీ:
టిబెట్ ఎగువన కురిసిన భారీ వర్షాలకు ఉత్తర నేపాల్ సరిహద్దు ప్రాంతాల్లో బుధవారం నాడు ఒక్కసారిగా వరద పోటెత్తింది. టిబెట్ వైపు నుంచి ఉగ్రరూపంతో దూసుకొచ్చిన భోటెకోశీ నది సరిహద్దు గ్రామాలను ముంచెత్తింది. వరద తాకిడికి రసువా జిల్లా పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇళ్లు, వాహనాలు, వంతెనలు కొట్టుకుపోయాయి. ఈ ప్రకృతి విపత్తులో 500 మందికి పైగా గల్లంతయినట్లు నేపాల్ టూరిజం బోర్డ్ (ఎన్‌టీబీ) వెల్లడించింది. వీరిలో 291 మంది విదేశీయులు ఉండగా.. అందులో 133 మంది భారతీయులు ఉన్నారు. మరో 37 మంది ప్రవాస భారతీయులు కూడా ఉన్నారు. గల్లంతయిన వారిలో 95 మంది నేపాల్ జాతీయులు ఉండగా, తదితరులు యూఎస్ఏ, మలేషియా, యూకే, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్ జాతీయులు ఉన్నారని ఎన్‌టీబీ తెలిపింది. ఈ ఘటనలో కనీసం 95 మంది మృతి చెందినట్లు నిర్ధారణ కాగా, బురదలో అనేక మంది కూరుకుపోయినట్లు అంచనా వేస్తున్నారు. కాగా, గల్లంతైన వారిలో కైలాస్ మానస్ సరోవర్ యాత్రకు వచ్చిన 59 మంది భారతీయులు ఉన్నట్లు సొమాట్ టూర్స్ అండ్ ట్రావెల్ ఏజెన్సీ తెలిపింది. భోటెకోశీ నది బుధవారం ఉదయం ఉధృతంగా ప్రవహించిందని, నదిలో ప్రవాహం ఆకస్మాత్తుగా పెరగడంతో రసువా జిల్లాలోని పలు గ్రామాలకు తీవ్ర నష్టం జరిగిందని నేపాల్ ఆర్మీ ఒక ప్రకటనలో తెలిపింది. అనేక మంది ప్రాణాలు కోల్పోయారని, 41 మంది భద్రతా సిబ్బంది గల్లంతయ్యారని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. వరద ఉధృతి పెరుగుతుండటంతో నేపాల్ జాతీయ విపత్తు నిర్వహణా సంస్థ అప్రమత్తమైంది. భోటెకోశీ, త్రిశూలి నదీతీర ప్రాంతాలైన రసువా, నువాకోట్, దాడింగ్, చిత్వాన్, గోర్ఖా జిల్లాల ప్రజలను హైఅలర్ట్ ప్రకటించింది. రంగంలోకి దిగిన నేపాల్ ఆర్మీ, సాయుధ పోలీసు బలగాలు హెలికాప్టర్లు, అత్యవసర వైద్య బృందాలతో ముమ్మర సహాయక చర్యలు ప్రారంభించాయి. ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించేందుకు వచ్చిన వారి వివరాలు, భద్రతా స్టేటస్‌ను తెలుసుకునేందుకు నేపాల్ టూరిజం బోర్డు, టూరిస్ట్ పోలీస్, టూరిజం సంస్థలు ప్రయత్నాలు సాగిస్తున్నాయి. మెరుపు వరదల్లో నువాకోట్, రసువా జిల్లాల్లోని 354 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 8 హైడ్రో పవర్ ప్రాజెక్టులు, నిర్మాణంలో ఉన్న మరో 5 ప్రాజెక్టులు దెబ్బతిన్నాయని నేపాల్‌లోని ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ తెలిపింది. నేపాల్ ఆర్మీ 12 హెలికాప్టర్లను సహాయక చర్యల కోసం రంగంలోకి దింపింది. త్రిశూలిలోని మిలిటరీ ట్రైనింగ్ సెంటర్ నంబర్ నంబర్ 1లో ట్రీట్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసింది. నేపాల్ ఆర్మీకి చెందిన వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచింది. నేపాల్ ప్రధాని అత్యవసర సమావేశం వరదల పరిస్థితి, సహాయక చర్యలను సమీక్షించేందుకు నేపాల్ ప్రధానమంత్రి బాలిన్ షా అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. నేపాల్ ఆర్మీ, హోమ్ పోలీస్ ఫోర్స్, నేపాల్ పోలీస్ ఉన్నతాధికారులతో పరిస్థితిని సమీక్షించారు. సత్వర చర్యలకు ఆదేశించారు. కాగా, మెరుపు వరదలకు సంబంధించి ముందస్తు వార్నింగ్ ఇవ్వడంలో చైనా విఫలమైందని పలువురు నేపాల్‌వాసులు ఆరోపిస్తున్నారు.
ఇండియన్ ఎంబసీ ఎమర్జెన్సీ నంబర్లు మెరుపు వరదలతో ప్రభావితమైన భారత జాతీయులకు సహాయం, సమాచారం కోసం ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయం ఎమర్జెన్సీ ఫోన్ నంబర్లు జారీ చేసింది. o977 985 131 6807, o977 970 910 7500 నంబర్లను సంప్రదించాలని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొంది. నేపాల్ టూరిజం బోర్డు సైతం ఇవే నంబర్లు విడుదల చేసింది. వీటితో పాటు టోల్ ఫ్రీ నంబర్ 1234, హాట్‌లైన్ 1144, టూరిస్ట్ పోలీస్ 9851289445ను సహాయం కోసం సంప్రదించాలని కోరింది.

**బీహార్, ఉత్తరప్రదేశ్‌కు అడ్వైజరీలు**

కాగా, నేపాల్ సరిహద్దుల్లో ఉన్న బీహార్, ఉత్తరప్రదేశ్‌కు భారత ప్రభుత్వం అడ్వైజరీలు జారీ చేసింది. గండక్ నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, పరిస్థితిని నిశితంగా పరిశీలించాలని అధికారులను కోరింది.

# పెట్టుబడులను ఆకర్షించేలా ఇన్వెస్ట్ తెలంగాణ

- -ప్రజాభవన్‌లో తక్షణమే ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలి
- -అధికారులను ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- -ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశం
- -మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఎస్ సంజయ్ జాజు సహా పలువురు



**తెలంగాణ బ్యూరో ప్రతినిధి :**
తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026-ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణలో భాగంగా ప్రజాభవన్‌లో తక్షణమే ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. బుధవారం నాడు మహాత్మా పూలే ప్రజాభవన్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. సీనియర్ అధికారి ఆధ్వర్యంలో ఈ వార్ రూమ్ పర్యవేక్షణ బాధ్యతలను సీఎస్ పటిష్టం చేయాలని సూచించారు. సమ్మిట్ కోసం ఏర్పాటు చేసిన వివిధ కమిటీలలో అవసరమైన నిపుణులను కీలక అధికారులను తీసుకోవాలని ఆయన చెప్పారు. గతంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాల ప్రస్తుత పురోగతిపై సమగ్ర విశ్లేషణ చేసేందుకు ప్రత్యేకంగా కమిటీకి బాధ్యతలు అప్పగించామన్నారు. డిసెంబర్ లో జరగనున్న సమ్మిట్ కోసం దేశీయంగా, అంతర్జాతీయంగా విస్తృతంగా రోడ్ షోలు నిర్వహించి పెట్టుబడిదారులను ఆకర్షించాలని చెప్పారు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సమ్మిట్ పనుల పురోగతిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రోజుకు కనీ సం ఒక గంట కేటాయించి రోజువారీ సమీక్షలు నిర్వహించాలని, ప్రతి కమిటీకి కేటా యించిన బాధ్యతలను టైమ్‌లైన్ ప్రకారం పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు

# పిల్లలను కనండి ప్లీజ్..

- -సింగపూర్ సర్కారు సంచలన ప్యాకేజీ..!
- -ప్రతి బిడ్డకు రూ.55 లక్షలిస్తాం..
- -జననాల రేటు పతనంతో అప్రమత్తమైన సింగపూర్ ప్రభుత్వం
- -ప్రతి బిడ్డకు 17 ఏళ్ల వరకు రూ.55 లక్షల ఆర్థిక సాయం
- -బేబీ బోనస్‌లు, చైల్డ్ కేర్ సబ్సిడీలు, అదనపు సెలవులు
- -పిల్లలు ఉన్న కుటుంబాలకు ఇళ్ల కేటాయింపుల్లో ప్రత్యేక ప్రాధాన్యం
- -డబ్బు కాదు.. జీవనశైలి మార్పులే అసలు సవాల్ అంటున్న నిపుణులు
- -వృద్ధుల జనాభా పెరుగుదలతో భవిష్యత్తుపై ఆందోళన
- -సంతానోత్పత్తి రేటు 0.87కు పడిపోవడంతో భారీ ప్రోత్సాహక ప్యాకేజీ
- -ఒకప్పుడు 'ఇద్దరు చాలు' అన్న ప్రభుత్వం.. ఇప్పుడు పిల్లల కోసం విజ్ఞప్తి



ఆర్థిక అద్భుతాలకు, ఆధునిక జీవనశైలికి చిరునామాగా నిలిచే సింగపూర్ .. ఇప్పుడు ఓ తీవ్రమైన సామాజిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ఆ దేశంలో జననాల రేటు (దీఅతీష్త్ర తీక్షవ) రికార్డు స్థాయిలో పడిపోవడంతో సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం రంగంలోకి దిగింది. పిల్లలను కనేందుకు యువతను ప్రోత్సహించే లక్ష్యంతో మునుపెన్నడూ లేని విధంగా ఓ భారీ ఫ్యామిలీ సపోర్టు ప్యాకేజీ (ఖ్రిఎఅశ్రీఎ రాబజూజూశీతీ్ఖఎఖ్రవ) ని ప్రకటించింది. ఈ పథకం కింద ఆ దేశంలో పుట్టిన ప్రతి బిడ్డకు 17 ఏళ్లు నిండే వరకు దాదాపు 70,000 సింగపూర్ డాలర్లు (మన కరెన్సీలో రూ.55 లక్షలు) ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందనుంది.సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ జాతీయ దినోత్సవ ర్యాలీలో ఈ ప్రకటన చేశారు. దేశంలో సంతానోత్పత్తి రేటు 0.87 తో అత్యంత ప్రమాదకర స్థాయికి పడిపోయిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఎన్ని ప్రోత్సాహకాలు ఇచ్చినా యువత పిల్లలను కనేందుకు ముందుకు రాకపోవడంతో.. ఈసారి మరింత సమగ్రమైన విధానాన్ని అనుసరించాలని ప్రభుత్వం భావిస్తున్నది. అయితే ఈ కొత్త ప్యాకేజీని కేవలం డబ్బుతో సరిపెట్టడం లేదు. కుటుంబాలపై భారం తగ్గించేలా అనేక అంశాలను ఇందులో చేర్చారు. పుట్టిన ప్రతి బిడ్డకు ప్రభుత్వం 10,000 సింగపూర్ డాలర్ల (సుమారు రూ.7.8 లక్షలు) బేబీ గిఫ్ట్ ఇస్తుంది. దీనికి అదనంగా 'ఫస్ట్ స్టెప్' గ్రాంట్ కింద మరో 5,000 డాలర్లు (సుమారు రూ.4 లక్షలు) ఇస్తారు. బిడ్డ పెరుగుతున్న కొద్దీ ఏటా చైల్డ్ క్రెడిట్స్ రూపంలో 2,000 డాలర్లు (సుమారు రూ.1.6 లక్షలు) చొప్పున జమ చేస్తారు. వీటన్నింటితోపాటు శిశు సంరక్షణ (చైల్డ్ కేర్) కేంద్రాల్లో సబ్సిడీలను పెంచనున్నారు. తల్లిదండ్రులకు ఇచ్చే సెలవులను కూడా విస్తరించనున్నారు. ప్రభుత్వం నిర్మించే ఇళ్ల (బిల్డ్-టు-ఆర్డర్ ఫ్లాట్స్) కేటాయింపుల్లో పిల్లలు ఉన్న కుటుంబాలకు అదనపు ప్రాధాన్యం ఇస్తారు. ప్రతి బిడ్డకు లాటరీలో ఒక అదనపు అవకాశం లభిస్తుంది. ఈ ఆర్థిక సంవత్సరంలోనే కుటుంబ, సంతాన ప్రోత్సాహకాల కోసం ప్రభుత్వం సుమారు ఏడు బిలియన్ల సింగపూర్ డాలర్లు (సుమారు రూ. 5.5 వేల కోట్లు) ఖర్చు చేయనుంది. 'మీరు పిల్లల్ని కనాలని నిర్ణయించుకుంటే.. ప్రభుత్వం మీకు అండగా నిలుస్తుందని ప్రతి కుటుంబం తెలుసుకోవాలి' అని ప్రధాని వాంగ్ భరోసా ఇచ్చారు. ఒకప్పుడు 'ఇద్దరు చాలు' అంటూ తీవ్రంగా ప్రచారం చేసిన సింగపూర్ ప్రభుత్వమే ఇప్పుడు పిల్లల కోసం ప్రాధేయపడాల్సిన పరిస్థితి రావడం గమనార్హం. 1970 లలో అధిక జనాభా దేశాభివృద్ధికి భారమని భావించిన ప్రభుత్వం 1987 నాటికి తన విధానాన్ని మార్చుకుంది. అప్పటి నుంచి జననాల రేటును పెంచేందుకు ఆర్థిక ప్రోత్సాహకాలు, ప్రసూతి సెలవులు వంటి ఎన్నో ప్రయత్నాలు చేసింది. విశ్వవిద్యాలయ పట్టభద్రులకు మ్యాచ్‌మేకింగ్ ఈవెంట్లు కూడా నిర్వహించింది. అయినా పరిస్థితి మారలేదు, సంతానోత్పత్తి రేటు పడిపోతూనే ఉంది. ప్రభుత్వం ఇంత భారీగా డబ్బు వెదజల్లడానికి సిద్ధమైనా.. ఇది ఎంతవరకు ఫలిస్తుందనేది సందేహంగానే ఉంది. ఇటీవల వెలువడిన ఓ సర్వేలో దాదాపు మూడింట ఒక వంతు మంది యువత ఏ ప్రభుత్వ విధానం కూడా తమను పిల్లలను కనేలా ప్రోత్సహించజాలదని స్పష్టంచేశారు. ఖరీదైన జీవనం, పని ఒత్తిడి, పిల్లల పెంపకానికి అయ్యే అధిక ఖర్చులే తమను ఈ నిర్ణయానికి దూరం చేస్తున్నాయని చెబుతున్నారు. సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీకి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ యూజీన్ టాన్ ఈ చర్యలను 'సింగపూర్‌కు లభించిన చివరి అవకాశం' గా అభివర్ణించారు. కేవలం ఆర్థిక ప్రోత్సాహకాలే కాకుండా వివాహం, సంతానంపట్ల సమాజంలో ఉన్న దృక్పథాలు, మనస్తత్వాలు మారినప్పుడే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు దేశంలో వృద్ధుల జనాభా పెరిగిపోయి, పనిచేసే యువతరం తగ్గిపోతుండటంతో సింగపూర్ భవిష్యత్తుపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో వలసదారులను ఆహ్వానించడం కూడా తప్పదని ప్రధాని వాంగ్ అలభిప్రాయపడ్డారు.

vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com
epaper.vaarthasadhya.com

# ముత్యాలమ్మ తల్లి బోనాలకు ముమ్మర ఏర్పాట్లు సర్పంచ్

**- మెదరి వీరప్రతాప్ (టోనీ )**





**సింగరేణి ప్రతినిధి, ఆగస్టు 26(వార్త సంధ్య )**
కారేపల్లిలో సెప్టెంబర్ 2వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహించనున్న శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల మహోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు కారేపల్లి సర్పంచ్ మెదరి వీరప్రతాప్ (టోనీ) తెలిపారు. బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రత్యేక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఆలయ పరిసరాల పరిశుభ్రత, లైటింగ్, భక్తులకు తాగునీరు తదితర అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో బోనాల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించేందుకు గ్రామపంచాయతీ తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు

# జూబ్లీహిల్స్ సొసైటీ ఎన్నికల్లో సీనయ్య ప్యానల్‌ను గెలిపించాలి




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఆగస్టు 26**
సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీనయ్య ప్యానల్ అభ్యర్థులకు గెలుపు కోసం సభ్యులు అంత కృషి చేయాలని కోరారు కొన్ని కారణాల వల్ల కోర్టుకు వెళ్లడం వల్ల ఎన్నికలు వాయిదా వేయడం జరిగిందని ఇప్పుడు సుప్రీంకోర్టు కూడా తీర్పు ఇచ్చినందున 30వ తారీఖున భారీ మెజార్టీతో సభ్యులంతా గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు జూబ్లీహిల్స్ కోపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడుగా పోటీ చేస్తున్న బి సీనయ్యను గెలిపించాలని సభ్యులకు సీనయ్య విజ్ఞప్తి చేశారు తాను కాంట్రాక్టు పనిచేయడం జరుగుతుందని కాంట్రాక్టర్ మంచి పేరు సంపాదించుకోవడం జరిగిందని క్లబ్ కు సేవ చేయాలనే దృక్పథంతో పోటీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు విదేశాల్లో ఉన్న కూడా సభ్యులు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు ఈ సందర్భంగా సభ్యులంతా కలిసి గ్రూప్ ఫోటో దిగారు

# హైదరాబాద్‌లో రాత్రి సర్వీసులకు అధిక డిమాండ్ ఉండే ఆరు మార్గాలను అధికారులు ఎంపిక చేశారు.




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఆగస్టు 26.** వీటిలో ఐటీ కారిడార్లు, ప్రధాన రవాణా కేంద్రాలు, నగర శివారు ప్రాంతాలను అనుసంధానించే మార్గాలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఈ నెల 29 నుండి ప్రారంభించాలని టీజీఆర్టీసీ సన్నాహకాలు చేస్తుంది.

**ప్రధాన రూట్లు ఇవే:**

- సికింద్రాబాద్ – హైటెక్ సిటీ – కొండాపూర్: 10H సర్వీసులు రాత్రి వేళల్లోనూ అందుబాటులో ఉంటాయి. ఈ మార్గంలో రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు పలు సర్వీసులు నడిపేలా ఏర్పాట్లు చేస్తున్నారు.
- బాచుపల్లి – వేవ్‌రాక్: 195W బస్సులు రాత్రి వేళల్లో సర్వీసులు అందించనున్నాయి.
- సికింద్రాబాద్ – హయత్‌నగర్: 290U బస్సులను రాత్రి వేళల్లో నడపనున్నారు. ఆలస్యంగా రైలు దిగే ప్రయాణికులకు ఉపయోగపడేలా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపం నుంచి సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి.
- మేడ్చల్ – గచ్చిబౌలి: 195 సర్వీసులు రాత్రి వేళల్లో అందుబాటులో ఉంటాయి.
- సికింద్రాబాద్ – పటాన్‌చెరు: 219 బస్సులు రాత్రి సర్వీసులు అందించనున్నాయి.
- కోఠి – పటాన్‌చెరు: 218 బస్సులు రాత్రి వేళల్లో నడవనున్నాయి.
- కోఠి – పటాన్‌చెరు: 222A సర్వీసులు కూడా రాత్రి సమయంలో అందుబాటులో ఉంటాయి.
- కొండాపూర్ – సికింద్రాబాద్: 10H బస్సులు రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు నడవనున్నాయి.
- హయత్‌నగర్ – జేబీఎస్: 290U బస్సులు రాత్రి వేళల్లో సర్వీసులు అందించనున్నాయి.

# ప్రభుత్వం మెడలు వంచి ప్రజల ఆస్తులను కాపాడుతాం

**-- ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం**
**-- తప్పు చేశారు రద్దుచేసి పాపాన్ని కడుక్కోండి..మాజీ మంత్రి హరీశ్ రావు**




**వర్త సంధ్య కూకట్ పల్లి :**
22-ఏ ను రద్దు చేయకుంటే ఢిల్లీ జెన్ జీ తరహా ప్రత్యక్ష ఉద్యమం చేపడుతామని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 22-ఏ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం ఎన్ ఆర్ ఎస్ ఏ కాలనీ కమ్యూనిటీ హాల్ లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 22-ఏ తీసుకువచ్చి ప్రజల ఆస్తులను రాత్రికి రాత్రే నిషేధ జాబితాలో పెట్టి ప్రభుత్వమే కబ్జాదారుగా మారిందని విమర్శించారు. ప్రజల ఆస్తులు లాక్కుంటున్న ప్రభుత్వం ప్రభుత్వ భూములను ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారని విమర్శించారు. 2008లో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని ఎత్తివేస్తే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు 22-ఏ తీసుకువచ్చారని గుర్తు చేశారు. దీని ప్రకారం 2008 కి ముందు ఉన్న చట్టాన్ని అమలు చేస్తూ ప్రజల ఆస్తులను యుఎల్సీ పరిధిలోకి తీసుకురావడం సుప్రీంకోర్టు నియమ నిబంధనలను ఉల్లంఘించినట్లే అవుతుందని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, రంగారెడ్డి మేడ్చల్ జిల్లాలోని భూములను తాకట్టు పెట్టి 20 వేల కోట్లు అప్పు చేశారని, రేవంత్ రెడ్డి పాలనలో 30 వేల కోట్ల విలువ చేసే భూములను అమ్ముకున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని 59 పాలిటెక్నిక్ కళాశాల భూములు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో భవిష్యత్ తరాలకు బొంద పెట్టుకోవడానికి కూడా స్థలం లేకుండా విక్రయాలు చేపడుతున్నారని దుయ్యబట్టారు. 22-ఏ నిషేధిత జాబితా నుండి 98 శాతం భూములు తీసేశామని, క్షమాపణలు చెబుతున్న రెవెన్యూ శాఖ మంత్రి మొత్తం ఈ చట్టాన్ని ఎందుకు తీసివేయడం లేదని ప్రశ్నించారు. హత్య చేసి సారీ చెప్తే సరిపోతుందా అని ఎద్దేవా చేశారు. దీని ద్వారా రాష్ట్రంలో లక్షలాది మంది ప్రజలు సమస్య ఎదుర్కొంటున్నారని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తప్పులు ఒప్పుకొని ఇంకా అలాగే ఉంచడం వల్ల సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు చెందిన బ్రోకర్లు రంగంలోకి దిగారని అన్నారు. నిషేధిత ఆస్తిలోని 30 శాతం తమకు ఇస్తే సమస్యను పరిష్కరిస్తామని ప్రజలను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్షాలపై బాంబులు వేస్తామన్న పొంగులేటి ప్రజల పైన 22-ఏ బాంబు వేశారని ఎద్దేవా చేశారు. తాను రియల్ ఎస్టేట్ వ్యాపారినని చెప్పిన ముఖ్యమంత్రి ప్రజల ఆస్తులతో రియల్ ఎస్టేట్ చేయడం సరైనది కాదని అన్నారు. హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూములను 50 శాతానికి తెగనమ్మి లక్షలాది మంది ఉపాధిని కొల్లగొడుతుంది అన్నారు. తద్వారా కాంగ్రెస్ పెద్దలు లక్షల కోట్ల కుంభకోణం చేస్తున్నారని విమర్శించారు. కెసిఆర్ తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ని పెంచి ప్రజల ఆస్తుల ధరలను పెరిగేటట్లు చేశారన్నారు. కానీ రేవంత్ తుగ్లక్ నిర్ణయాల వల్ల పెట్టుబడులు రావడం లేదన్నారు. ఒకవైపు హైడ్రా, మరోవైపు 22-ఏ వల్ల హైదరాబాద్ ప్రజలకు కంటి నిండా నిద్రపట్టే పరిస్థితి లేదన్నారు. తమ ప్రభుత్వంలో 450 కోట్లు వెచ్చించి కూకట్ పల్లి నియోజకవర్గంలో తాగునీటి సమస్యను పరిష్కరించామని, ఎంపీగా గెలిపించి రాజకీయ పునర్జన్మ కల్పించిన కూకట్ పల్లి ప్రజలకు ముఖ్యమంత్రి 22-ఏ ద్వారా తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. కాబట్టి కాంగ్రెస్ బ్రోకర్లకు ఎవరు ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని పిలుపునిచ్చారు. భేషరతుగా సెప్టెంబర్ 7వ తేదీలోగా 22 ఏను రద్దు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాలు తెలిసిన పార్టీగా అసెంబ్లీని స్తంభింపజేసి, సెక్రటేరియట్ ను ముట్టడించి ప్రభుత్వం మెడలు వంచుతామని హెచ్చరించారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ ఉద్యమం చేపడుతుందని స్పష్టం చేశారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో 40 నుండి 50 ఎకరాల హౌసింగ్ బోర్డ్ స్థలాలను ప్రజలకు అంకితం చేశామని, వాటన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం అమ్ముకుంటుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో కలవలేదని తనపై కోపంతో నియోజకవర్గ ప్రజలకు రేవంత్ రెడ్డి అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గాన్ని మూడు మున్సిపల్ కార్పొరేషన్లలో వచ్చేటట్లుగా విడదీసి ఇబ్బందికర పరిస్థితులను సృష్టించారన్నారు. తనపై కోపం ఉంటే తనను చంపాలని అంతేకానీ ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే లోక్ సత్తా అధినేత జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల ప్రకారం పని చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం 22 ఏ లో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, పగడాల బాబురావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు కూలీ ఉద్యమాన్ని బలోపేతం చేయడమే లక్ష్యం: వి. కోటేశ్వరరావు

**సెప్టెంబర్ 7, 8 తేదీల్లో జరిగే ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి**



**సింగరేణి ప్రతినిధి, ఆగస్టు 26 (వార్త సంధ్య )**
సెప్టెంబర్ 7, 8 తేదీల్లో నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. కారేపల్లిలోని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వి. కోటేశ్వరరావు మాట్లాడుతూ భారత వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని అన్నారు. పాలకవర్గాలు అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక, సరళీకరణ ఆర్థిక విధానాలే ఇందుకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఢిల్లీ రైతాంగ పోరాటాల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం రైతుల పట్ల ప్రభుత్వ వైఖరికి నిదర్శనమన్నారు. అసమాన అంతర్జాతీయ ఒప్పందాల కారణంగా వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర, కనీస మద్దతు ధర లభించడం లేదని ఆరోపించారు. ముఖ్యంగా అమెరికాతో సహా పలు దేశాలతో కుదుర్చుకుంటున్న ఒప్పందాలు రైతాంగానికి నష్టదాయకంగా మారుతున్నాయని, ఇలాంటి ఒప్పందాలను తక్షణమే పునఃపరిశీలించి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బహుళజాతి కంపెనీల విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టడంలో ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనుమతులు లేకుండా జరుగుతున్న విత్తనాల వ్యాపారాన్ని నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. రాబోయే ఏఐకేఎంఎస్ రాష్ట్ర మహాసభల్లో రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు. రైతు కూలీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి పాలకుల ప్రజా, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, వెంకటరామిరెడ్డి, మందుల రాజేంద్రప్రసాద్, గిరి, ఎస్కే కాశీం, సుదర్శన్, పరకాల లక్ష్మి, జానకిమోహన్‌రావు, సంగక్క మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేట్ ఆంజనేయ నగర్ నూతన పాలకవర్గానికి అభినందనలు

**-సన్మానించిన బీజేపీ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు**



**వర్త సంధ్య కూకట్‌పల్లి:**
మూసాపేట్ ఆంజనేయ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన జె. మహేందర్ ప్యానల్ సభ్యులు బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజేతలను పుష్పగుచ్ఛాలతో, శాలువాలతో వడ్డేపల్లి రాజేశ్వరరావు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాలనీ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల మరియు నివాసితుల సంక్షేమమే ధ్యేయంగా నూతన పాలకవర్గం సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఆంజనేయ నగర్ ప్రగతికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. కాలనీలో భద్రతను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని, ప్రస్తుతం ఉన్న సీసీ కెమెరాలు సరిగ్గా పనిచేయడం లేదని పాలకవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన ఆయన, కాలనీవాసుల రక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రధాన కూడళ్లలో నూతన సీసీ కెమెరాల ఏర్పాటుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అక్కడికక్కడే అందజేశారు. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాలనీని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఆయన నూతన కమిటీకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పల శేఖర్ గుప్తా, జె. మహేందర్ ప్యానల్ సభ్యులు, కాలనీ ప్రతినిధులు మరియు నివాసితులు పాల్గొన్నారు.

# 29న మేజర్ ధ్యాన్ చంద్ ఎక్సలెన్స్ అవార్డులకు ఎంపిక



**హైదరాబాద్, ఆగస్టు 26 (వార్త సంధ్య )**
జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఈ నెల 29న బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించే కార్యక్రమంలో తెలంగాణకు చెందిన ప్రొఫెసర్లు, ఫిజికల్ డైరెక్టర్లకు మేజర్ ధ్యాన్ చంద్ ఎక్సలెన్స్ అవార్డు-2026 ప్రదానం చేయనున్నట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అవార్డులకు ప్రొ.ఆర్.సునీల్ కుమార్, డా.కరిగా అనిత, డా.ఆర్.మురళి, డా.బి.ఆర్.నేత, డా.బట్టు వెంకన్న, డా.పి.సుప్రియ, డా.ఏ.సిద్ధార్థ, డా.సి.సందీప్ రెడ్డి, మేజర్ డి.జయసుధ, మేజర్ కె.ఏ.శివప్రసాద్ ఎంపికైనట్లు చెప్పారు. జస్టిస్ చంద్రకుమార్, తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొ.ఇటికల పురుషోత్తం, ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొ.కె.దీప్ల, విద్యావేత్త సాదుల మధుసూదన్ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.

# సీఎం యాత్రా వినోదం

అనుభవమైతే గానీ తత్వం బోధపడదు అని అన్నారు పెద్దలు. ఇన్నాళ్లు ప్రధాని నరేంద్రమోదీని బడేభాయ్ అంటూ ఆకాశానికెత్తేసిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు విమర్శలకు దిగుతున్నారు. హఠాత్తుగా వచ్చిన ఈ మార్పునకు తన అమెరికా పర్యటనకు కేంద్రం ఆమోదం తెలుపకపోవడమే కారణం. కేంద్రం చర్య యావత్తు రాష్ట్రాన్ని అవమానించడం అని ఆయన చెప్పుకొటుండటం విడ్డూరం. నిజానికి అవకతవకగా పర్యటనకు ప్రణాళిక వేసుకుని, ఆపై అభాసుపాలై ఆయనే రాష్ట్రం పరువు తీశారా? అనేది ప్రశ్న. సీఎం బ్రిటన్ పర్యటనకు ఆమోదం తెలిపిన విదేశాంగశాఖ ఆయన లండన్‌లో ఉండగానే అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించినట్టుగా ప్రకటించడంతో ఆయన అక్కడి నుంచే తిరుగుప్రయాణం కావాల్సి వచ్చింది. ఇది పెట్టుబడులు సేకరించడానికో లేదా విద్యావిషయకంగా విదేశీ యూనివర్సిటీలతో సంబంధాలు నెరపడానికో సంబంధించిన సమస్య కాదు. ఒక రాష్ట్ర సీఎం విదేశీ పర్యటనకు అనుమతి నిరాకరించడం అనేది ఆయన వ్యవహారశైలి మీద మచ్చగానే భావించాలి. ఇంతకూ ఈ వివాదానికి మూలం ఏమిటో పరిశీలిద్దాం. దీనిపై అధికారికంగా, అనధికారికంగా కొన్ని కారణాలు బయటకు వచ్చాయి. విదేశాంగ మంత్రిత్వ శాఖ చెప్పిన ప్రకారం, ముఖ్యమంత్రి ప్రతిపాదించిన పర్యటన షెడ్యూల్, కార్యక్రమం ఆయన పదవికి 'తగిన విధంగా' లేదని అభిప్రాయపడింది. విదేశీ పర్యటనలకు ముఖ్యమంత్రులకు కేంద్రం నుంచి 'పొలిటికల్ క్లియరెన్స్' తప్పనిసరి అనేది గుర్తుంచుకోవాలి. ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలు సాధారణంగా పెట్టుబడుల ఆకర్షణ, ప్రభుత్వ స్థాయి సమావేశాలు, ఆర్థిక భాగస్వామ్యాలకు సంబంధించినవి అయి ఉండాలి. కానీ ఈ పర్యటనలో ఉన్న కార్యక్రమాలు ఆ ప్రమాణాలకు సరిపోలేదని కేంద్రం భావించింది. ఆ కారణంగానే పొలిటికల్ క్లియరెన్స్ నిరాకరించింది. ఇది పేరుకు పొలిటికల్ క్లియరెన్స్ అయినప్పటికీ పరిపాలనా సంబంధమైన అంశమే. ఈ క్లియరెన్స్




ఇచ్చేముందు ఎవరెవరిని కలుసుకోబోతున్నారు? పర్యటన ఉద్దేశం ఏమిటి? అది పూర్తిగా అధికారికమా? వంటి అంశాలు విదేశాంగ శాఖ పరిశీలనకు తీసుకుంటుంది. ఇలాంటి సందర్భాల్లో ఒకవేళ పర్యటనకు అనుమతి నిరాకరించాల్సి వస్తే దౌత్యపరమైన కారణాల వల్ల పరిమితమైన స్థాయిలో మాత్రమే కారణాలను వెల్లడిస్తుందనేది తెలిసిందే. భారత్‌పై, ప్రధాని నరేంద్రమోదీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన న్యూయార్క్ గవర్నర్ జోహ్రాన్ మమ్దానీని సీఎం రేవంత్ కలుసుకోవాలని అనుకున్నారని, అదే తిరస్కరణకు కారణమని నిర్ధారితం కాని వార్తల ద్వారా తెలుస్తున్నది. ఈ వార్తలను విదేశాంగ శాఖ ధ్రువీకరించక పోవడం గమనార్హం. కాగా రేవంత్‌రెడ్డి కేంద్ర నిర్ణయాన్ని'రాజకీయ ప్రేరేపిత చర్య'గా అభివర్ణించడం, కేంద్రం తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నదని ఆరోపించడం సమస్యను పూర్తిగా పక్కదారి పట్టించడమే. నిన్నటిదాకా ఆకాశానికెత్తిన బడేభాయ్ గురించి మాట మార్చి విలన్ అన్నట్టుగా మాట్లాడుతున్నారు. కేంద్రానికి తెలంగాణ అభివృద్ధిపై ఎలాంటి ఆసక్తి లేదని సీఎం రేవంత్ కొత్తగా కనిపెట్టినట్టు మాట్లాడటం విడ్డూరం. తెలంగాణ ప్రథమ ముఖ్యమంత్రి కేసీఆర్ పలు సందర్భాల్లో కేంద్రం తీరుపై ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వకపోవడం వంటి అంశాలపై నిలదీశారు కూడా. ఢిల్లీతో సోపతి చేసి అభివృద్ధికి అవసరమైన నిధులను సాధిస్తానని గప్పాలు కొట్టిన సీఎం రేవంత్‌కు తల బొప్పికట్టింది. దీంతో ఎదురుదాడికి దిగడం ఆయనలోని కుదురులేనితనాన్ని సూచిస్తున్నది. ఇంట్లో ఈగల మోతను వదిలిపెట్టి, బయట పల్లకీల మోతకు తయారుకావడం ఒక ఎత్తు. అందులో కేంద్రం 'బేసబబు'గా భావించే అంశాలను చేర్చడం మరొక ఎత్తు. తీరా తిరస్కరణకు గురికాగానే గగ్గోలు పెట్టడం అసమర్థత, అవగాహనా రాహిత్యమే. అందుకు బదులుగా ఎన్ని పెట్టుబడులు రాకుండా పోయాయో అణాపైస సహా లెక్క చెప్తే బాగుండేది.

# లోకల్ ఫైట్... తగ్గేదేవరు? నెగ్గేదేవరు!

స్థానిక పోరు ముంచుకొస్తున్న నేపథ్యంలో కూటమి నేతలకు మరో సవాల్ ఎదురవుతోంది! అధికారంలోకి రావడమే అత్యంత ముఖ్యమైన అంశంగా నాడు పరిగణించడం వల్ల సీట్ల గురించి పెద్దగా పట్టుబట్టలేదని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించడం తాజాగా అందరికీ ముఖ్యంగా తెదేపా నేతలకు పెద్ద క్వశ్చన్ మార్క్ వలే కనిపిస్తోంది. తమకు బలం ఉన్నా వైకాపాను అడ్డుకోవడమే తమ ప్రధమ లక్ష్యం కనుక గత సార్వత్రిక ఎన్నికల్లో తెదేపాకు పూర్తిగా, మరో మాటలో చెప్పాలంటే ఏకపక్షంగా తెదేపాకు మద్దతు ఇచ్చామని జనసేనాని మాటల్లో స్పష్టంగా ధ్వనించింది. అయితే, ఇప్పుడు స్థానిక ఎన్నికల్లో పరిస్థితి భిన్నంగా ఉన్నట్లు తాజాగా పరిస్థితులు చెబుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లోనూ గెలుపొంది వంద శాతం స్ట్రైకింగ్ రేటును సాధించి జనసేన మంచి ఊపు మీద ఉంది. ఆ తర్వాత ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అధినేత విజయ్ గెలుపు కూడా ఆ పార్టీ శ్రేణుల్లో విపరీతమైన జోషును పెంచాయి. జనసేన కూడా అదితూ వ్యవహరించి ఎవరితోనూ పొత్తు పెట్టుకోకుండా సొంతంగా పోటీ చేసి ఉంటే తమిళనాడు ఫలితాలే ఆంధ్ర ప్రదేశ్ లోనూ పునరావృతమై ఉండేదవన్న వాదనలు కూడా పెద్ద ఎత్తున వినిపించాయి. అయితే, అక్కడి, ఇక్కడి పరిస్థితులను పోల్చి చూసుకోరాదని, ఎంతో పరిణతి సాధించిన తర్వాతే జనసేనాని వ్యాఖ్యానించడంతో ఆ తరహా ప్రచారం, వాదనలకు తెరపడింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు స్థానిక ఎన్నికలు దూసుకువస్తుండడంతో శ్రేణుల్లో మళ్లీ కదలిక మొదలైంది. పొత్తులు ఆయా స్థానాల్లో పోటీ చేసేందుకు కదన కుతూహలంతో ఉన్నారు. ఇదే విషయం ఇటీవల జరిగిన పలు జనసేన కార్యకర్తల సమావేశాల్లోనూ పవన్ కల్యాణ్ గమనించారు. ఆ పరిస్థితుల్లోనే వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా జనసైనికులు స్థానిక పోరుకు సిద్ధంగా ఉండాలని పిలుపు ఇవ్వడంతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. జనసేనకు మద్దతు ప్రకటిస్తున్నట్లుగా చెబుతున్న సామాజిక వర్గం అధికంగా ఉన్న ప్రతీ చోటా చిన్న, పెద్ద నేతలంతా తమ ప్రయత్నాలను ముమ్మరం చేసుకుంటున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈసారి తాము రంగంలో ఉండాల్సిందేనన్నట్లుగా కార్యక్రమాలను రూపొందించుకుంటున్నారు. జనసేనాని ప్రకటనతో ఒక్కసారిగా రాజకీయ కోలాహలం పెరిగిపోవడంతో ఈసారి కూటమి నేతలకు సీట్ల సర్దుబాటు అంత తేలిక కాదన్న భావన అటు కార్యకర్తలు, నేతల్లోనూ, ఇటు రాజకీయ పరిశీలకుల్లోనూ కనిపిస్తోంది. అయితే, పవన్ కల్యాణ్ శ్రేణులను ఉత్సాహపరిచేందుకు ఈ వ్యాఖ్యలు చేశారా? లేక స్థానిక కోటా పెంచుకోవాలనేది నిర్ణయంతోనే అలా వ్యాఖ్యానించారా అన్నది ఇంకా తేలాల్సి ఉంది. జనసేనాని నిజంగానే స్థానిక కోటా పెంచుకోవాలనుకుంటే మాత్రం తెదేపా కొన్ని స్థానాలను వదులుకోవాల్సి ఉంటుంది. కూటమి ధర్మం పాటించడంలో అంతో ఇంతో త్యాగాలు సర్వ సాధారణమే. సీట్లను వదులుకున్నంత మాత్రాన శాశ్వతంగా అక్కడ తమ ఉనికి కోల్పోయినట్లు కాదు కదా!?! అయితే, అక్కడి నేతలకు ఇది మింగుడుపడని చేదు గుళిక కావచ్చు... అది వేరే సంగతి!




క్షేత్రస్థాయి పరిస్థితులను, ఆయా స్థానాల్లో వాస్తవ బలబలాలను పక్కనబెడితే ఈసారి కూటమి నేతలు మరో ప్రధాన అంశానికి పెద్దగా ప్రాధాన్యం ఇవ్వడం లేదన్న సంగతి స్పష్టమవుతోంది. ఇటు స్థానిక జనసేన నేతలతో పాటు అటు తెదేపా, భాజపా స్థానిక నేతలు కూడా ఒకరిని మించి మరొకరు తమ బలబలాలను గురించి ప్రస్తావించుకుంటూ ప్రకటనలు గుప్పించుకుని తోసేసుకుంటున్నారు. కానీ, సార్వత్రిక ఎన్నికలకూ, స్థానిక ఎన్నికలకు ప్రధాన తేడా గురించి పెద్దగా పట్టించుకున్నట్టు కనిపించడం లేదు! సార్వత్రిక ఎన్నికల్లో ప్రధానానికి వచ్చే అంశాలు, స్థానిక పోరులో వచ్చే అంశాలకు సంబంధం ఉండదు. సార్వత్రిక పోరులో కూటమి ప్రభావం, నేతల ప్రభావం, అంశాల ప్రభావం ఉంటుంది. స్థానిక పోరుకు వచ్చేసరికి పైన పేర్కొన్న మూడు అంశాల్లో మొదటి రెండు అంశాలకు పెద్ద ప్రాధాన్యం ఉండదు. స్థానిక అంశాల ప్రభావమే అత్యధికంగా ఉంటుంది. ఇది అందరికీ తెలిసిన విషయమే. ప్రతీ గ్రామంలోనూ మండలంలోనూ ఆయా గ్రూపులు, వర్గాలు, స్థానిక సమస్యలే తెరపైకి వస్తాయి. పార్టీలు, నేతలు, అభ్యర్థులు అన్నీ ఆ తర్వాతే పరిగణనలోకి వస్తాయి. దీంతో వాస్తవ బలులతో సంబంధం లేకుండా ఫలితాలు వెలువడుతూ ఉంటాయి. అయితే, అన్ని స్థానిక సంస్థల స్థానాలకూ ఇదే సూత్రం వర్తించకపో యినా, స్థానిక ప్రయోజనాలే ప్రధానంగా ఉంటాయన్నది చెప్పకతప్పదు. కాగా, ఈ నేపథ్యంలో ఇప్పటికే గత సార్వత్రిక ఎన్నికల్లో చావుదెబ్బ తిన్న వైకాపా వర్గీయులు ఈసారి చావోరేవో అన్నట్లుగా బరిలోకి దిగుతారన్నది వాస్తవం. పైగా ఆ పార్టీ అధినేత జగన్ కూడా ఇదే విషయాన్ని చాలా స్పష్టంగా ఇటీవల జరిగిన ఒకటే రెండు సమావేశాల్లో కుండబద్దలు కొట్టారు. ఒకవేళ అధికార దర్పంతో పోలీసు అండతో స్థానిక ఎన్నికల్లో వైకాపాపై అధిపత్యం ప్రయోగిస్తే, మద్దతుదారులు మరింత కసితో, రెచ్చిపోయి పనిచేస్తారని, పనిచేయాలని జగన్ ఆ సందర్భంగా వారిని కోరడం కనిపించింది. అంటే, ఎట్టి పరిస్థితుల్లోనూ గెలిచితీరాలన్న కసి ఇప్పటి నుంచే వారిలో కనిపిస్తోంది. అది విజయం సాధించాలన్న ఉత్సాహం కాదు... ప్రతీకారం తీర్చుకోవాలన్న కసి హైస్థాయిలో కనిపిస్తోంది. కారణాలు ఏమైనా కూటమి పాలనపై ఎంతోకొంత పెరుగుతున్న వ్యతిరేకత కూడా ఇందుకు దోహదపడనుంది. ఇక ఇంత ఉంటే అంత చూపించే సోషల్ మీడియా లోనూ వైకాపా ఇప్పటికే పీహెచ్‌డీ చేసింది కదా! ఈ నేపథ్యంలో జనసేనాని చేసిన విస్పష్ట ప్రకటన ఇప్పుడు ప్రకంపనలు సృష్టిస్తోంది. అసలే గత సార్వత్రిక ఎన్నికల్లో అవకాశం లభించని జనసైనికులు ఈసారి అదృష్టాన్ని పరీక్షించుకోవాలని ఉవ్విళ్లూరుతున్నారు. తప్పులేదు... ఎన్నికల పోరంటే ఆ మాత్రం కదనోత్సాహం ప్రదర్శించాల్సిందే. కానీ, ఇక్కడే రాజకీయ పరిణతిని కూటమి నేతలు ప్రదర్శించాల్సి ఉంది. ప్రతి సీటు గురించి మంచి చెడుల బేరీజు వేసుకుని రంగంలోకి దిగాల్సి ఉంటుంది. ఎవరి బలం ఎంత ఉన్నప్పటికీ, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోకుండా ఒత్తిళ్లకు తలొగ్గి, ఏమాత్రం ఆయా స్థానాల గురించిన సాధ్యాసాధ్యాలను బేరీజు వేసుకోకుండా పంచుకుంటే ఫలితాలు వికటించవచ్చు! విడనాడే ఇది చేదు గుళికలా ఉన్నా ఇదే వాస్తవం. గతంలో అనేకసార్లు నిరూపణ అయిన సంగతిని నేతలు గుర్తుంచుకోవాలి. కేవలం శ్రేణుల ఒత్తిడికి కూటమి నేతలు మధ్య సామరస్యత దెబ్బతింటే ఆ ప్రభావం అంతిమ ఫలితాలపైనా ఉంటుంది. ముఖ్యంగా, ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మెట్ట ప్రాంతాల్లో తెదేపా, డెల్టాలో జనసేన, అర్బన్ ప్రాంతాల్లో భాజపా బలంగా ఉండగా, రాయలసీమ మొత్తం వైకాపాను ఢీకొట్టగలిగేది అత్యధిక స్థానాల్లో తెదేపా మాత్రమే. అసెంబ్లీ స్థానాన్ని ప్రామాణికంగా కాకుండా ప్రతి లోకల్ బాడీని పరిగణనలోకి తీసుకుని బూత్‌లవారీగా అంచనాలను రూపొందించుకోకపోతే వైకాపా ఫ్యాన్ మళ్లీ టాప్ స్పీడ్ అందుకోవడం ఖాయంగా కనిపిస్తోంది! తెదేపా కనిపించే, పాటించే క్రమశిక్షణ జనసేనలో ఉందా అనేది మరో ప్రశ్న! ఎందుకంటే తమకు కేటాయించిన సీట్లలో నేతల మధ్య పోటీ నెలకొంటే సామరస్యంగా పరిష్కరించగలిగే యంత్రాంగం, క్రమశిక్షణ ఇంకా జనసేనలో అలవడలేదన్నది ఒక వాదన! ఇదే అంశం తాజాగా ఇప్పటికే కృష్ణా జిల్లాలో ప్రధాన స్థానమైన, జనాభా ఉన్న మచిలీపట్నంలో తేలడం గమనార్హం.

లి గుళ్లపల్లి దిష్ణాబాబు

## సంపాదకీయం

# ఆర్థికపతనం దిశగా .. అమెరికా ఫస్ట్ నినాదం !



ఇరాన్‌తో జరిగిన యుద్ధం, అంతర్జాతీయంగా వివిధ దేశాలతో అనుసరిస్తున్న విధానా వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోంది. ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల సామాన్య పౌరులను చికాకు పెట్టిస్తోంది. ఇప్పటికే అక్కడ గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. నిత్యాసవర ధరలు కూడా పెరిగాయి.
ఇరాన్‌తో యుద్ధం వల్ల అమెరికా ఓ రకంగా చతికిలపడిందనే చెప్పాలి. ఈ అనుభవం రష్యాకు కూడా వచ్చింది. ఉక్రెయిన్‌పై దాడులు రష్యానూ దెబ్బతీసాయి. యుద్ధాలతో విజయం దక్కకపోగా... ఆర్థిక రంగంలో వైఫల్యాలలు తీవ్రమవుతున్నాయి. దేశంలో సగటు పౌరులు ట్రంప్‌ను ఎన్నుకున్నందుకు బాధ పడుతున్నారు. ప్రపంచంతో సక్రమమైన సంబంధాలు కోల్పోవడంతో వారు అనేక రంగాల్లో ఇబ్బందులు పడుతున్నారు.వలసలపై ఆంక్షలు, ప్రపంచ దేశాలపై విచక్షణారహిత సుంకాల సమరం అమెరికాను అన్ని విధాల దెబ్బతీస్తున్నాయి. భౌగోళిక రాజకీయాలలోను, అంతర్జాతీయ ఆర్థిక రంగంలోనూ అభ్యుదయానికి కాకుండా అరాచకానికి ట్రంప్ కారకుడు అవుతున్నారు. భారత్ సహా వర్ధమాన దేశాలన్నీ ఆర్థిక సంక్షోభం అంచుకు చేరుతున్నాయి. ఇవన్నీ ప్రత్యక్షంగా పరోక్షంగా అమెరికాను కూడా ముంచుతున్నాయి. అయినా ట్రంప్ ఇవేవీ గమనించడం లేదు. వచ్చే నవంబర్‌లో మధ్యంతర ఎన్నికలకు వెళ్లుతున్న అమెరికా ట్రంప్‌కు మద్దతుగా నిలుస్తుందా అనుమానాలు బయలుదేరాయి. లేక కొత్త ప్రస్థానాన్ని ప్రారంభిస్తుందా అని ప్రపంచమంతా ఎదురుచూస్తున్న విషయమిది. అమెరికాకు ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందన్నది వేరుగా చర్చించుకోవాల్సిన అవసరం లేదు. నిరంతర యుద్ధ వ్యయాలు, సంపన్న వర్గాలకు పెద్ద ఎత్తున పన్ను కోతలు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ఉక్రెయిన్, ఇరాన్ యుద్ధాల మూలంగా తీవ్రమవుతున్న ఇంధన, సరఫరాల సంక్షోభాలు కూడా తోడయ్యాయి. అంతర్జాతీయ కరెన్సీగా డాలర్ ప్రాబల్యం తగ్గడం మొదలైంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న అంతర్జాతీయ వాణిజ్య విధానాలు పరిస్థితిని మరింతగా దిగజార్చి వేస్తున్నాయి. ఫలితంగా అమెరికా జాతీయ రుణం ఆ దేశ స్థూల దేశియోత్పత్తిలో 126 శాతంగా ఉన్నది. పోటీదారు అయిన చైనా జాతీయ రుణం జీడీపీలో 83 శాతంగా మాత్రమే ఉండగా జపాన్ జాతీయ రుణం జీడీపీలో ఇంచుమించు 250 శాతంగా ఉన్నది. అయితే జపాన్ ప్రభుత్వం తీసుకున్న రుణాలలో అత్యధికం దేశీయ బ్యాంకులు, మదుపుదారుల నుంచి తీసుకున్నవే. అమెరికా తనకు అవసరమైన నిధులను చాలా వరకు ఫెడరల్ రిజర్వ్ బాండ్లను విక్రయించడం ద్వారా సమకూర్చుకుంటున్నది. ఈ బాండ్ల కొనుగోలుదారు లలో అత్యధికులు విదేశీ సంస్థలు, మదుపుదారులే కావడం గమనార్హం. ఈ భారీ రుణంపై ఏటా 1 లక్ష కోట్ల డాలర్లకు పైగా వడ్డీ చెల్లిస్తున్నారు. అమెరికా ప్రభుత్వ బాండ్లను కొనుగోలు చేసినవారు నష్టాలు వాటిల్ల వచ్చనే భయంతో వాటిని విక్రయిస్తున్నారు. తక్కువ వడ్డీ రేట్లకు ఆ బాండ్లను మరిన్ని కొనడానికి నిరాకరి స్తున్నారు. ఈ పరిస్థితి కూడా అమెరికా రుణ సంక్షోభానికి దారితీసింది. దీని నుంచి బయట పడేందుకు తాను అమ్మిన బాండ్లను తానే కొనుగోలు చేసేందుకు అమెరికా సంసిద్ధమయినప్పటికీ పరిస్థితి మెరుగు పడడం లేదు. ఫెడరల్ ప్రభుత్వం తీసుకునే రుణం గరిష్ఠంగా 41.1 ట్రిలియన్ డాలర్లకు మించకూడదని గత ఏడాది అమెరికా కాంగ్రెస్ పరిమితి విధించింది. అయితే అంతకంతకూ పెరుగుతోన్న జాతీయ రుణ పరిమాణం ఆ గరిష్ఠ పరిమితిని 2027 ద్వితీయార్థంలో దాటుతుందని ఆర్థికవేత్తలు విశ్లేషిస్తున్నారు. ఇదంతా కూడా వాణిజ్య విధానాల కారణంగానే అని చెప్పుకోవాలి. వివిధ దేశాలపై వాణిజ్య యుద్ధం ప్రకటించడంతో స్వేచ్ఛా వాణిజ్యం దెబ్బతింది. ప్రతిసెకనూ 90వేల డాలర్ల మేరకు, దినసరిన 7.8 బిలియన్ డాలర్ల మేరకు జాతీయ రుణం పెరుగుతుందని కాంగ్రెస్ జాయింట్ ఎకనామిక్ కమిటీ వెల్లడించింది. 2036 సంవత్సరం నాటికి ఈ రుణభారం 64 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని కూడా ఆ కమిటీ పేర్కొంది ప్రతి అమెరిన్ పౌరుడిపై తలసరి రుణభారం 1,19,686 డాలర్లుగా లెక్క కట్టింది. అమెరికాకు ఈ రుణ దుస్థితి దాపురించడానికి డెమొక్రాటిక్, రిపబ్లికన్ ప్రభుత్వాలు రెండూ కారణమయినప్పటికీ డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు మరింత దిగజార్చా యని అమెరికన్‌లే గగ్గోలు పెడుతున్నారు. అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా చేస్తానన్న ట్రంప్ నిజానికి అమెరికా పతనాన్ని మరింత వేగవంతం చేస్తున్నారని అనేకులు వాపోతున్నారు. అమెరికా ఫస్ట్ నినాదం ఇప్పుడు ఆర్థిక పనం దిశగా సాగుతోంది.

# మైసమ్మ ఆలయంలో ఘనంగా 10వ వార్షికోత్సవ వేడుకలు

**హాజరైన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ దంపతులు,సర్పంచ్ చిందం మహేష్**



**రామగిరి,(వార్త సంధ్య) ఆగస్టు 26. :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సెంటినరీకాలనీ టౌన్‌లో శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువైన మైసమ్మ దేవాలయ 10వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్--సునీత దంపతులు,పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్‌కు శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్ అసోసియేషన్ ప్రతినిధులు డప్పుల వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్య అతిథులను శాలువాలతో సత్కరించారు.అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు,హోమాలు నిర్వహించి విశేషంగా అలంకరించారు.తొట్ల తిరుపతి యాదవ్--సునీత దంపతులు,సర్పంచ్ చిందం మహేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.. మైసమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్,రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం,పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మట్ట రాజకుమార్, మాజీ సర్పంచులు తీగల సమ్మయ్య,ఎరుకల బాబురావు,రత్నాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్ల శ్రీకాంత్.కాంగ్రెస్ నాయకులు,సదానందం,సది శ్రీను,చక్రి,శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్ అసోసియేషన్ ప్రతినిధులు ఒర్రె సురేష్,ఒర్రె సదయ్య,అల్వాల వెంకన్న,అల్వాల తిరుపతి, బనుక అంజయ్య,బత్తిని ఐలయ్య,ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం





**రామగిరి,(వార్త సంధ్య) ఆగస్టు 26. :** రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం అయినటువంటి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టీయుసి) ప్రతినిధులతో బుధవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో భాగంగా ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి,ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో సింగరేణి సంస్థలో అమలులో ఉన్న ఎల్ 1,ఎల్ 2,విధానం కారణంగా ఓ.బి, అండర్ గ్రౌండ్ సివిల్ పనులలో,పరికరాల పని ముట్లలో నాణ్యత లోపాలు కనిపిస్తున్నాయని, ప్రస్తుత ఎల్ 1,ఎల్ 2,పూర్తిగా పునః సమీక్షించి, నాణ్యతకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా అమలు చేయడం,సింగరేణి వ్యాప్తంగా ఒకరి క్వార్టర్ లో మరొకరు ఉంటున్నారని అన్ని క్వార్టర్లను క్రమబద్రికరించి ఎవరైతే క్వార్టర్లో ఉంటున్నారో వారికి పర్మనెంట్ చేయడం,ఐ ఈ డి లెక్కల ప్రకారం అడ్డలా లాంగ్వాల్ గనిలో అదనంగా ఉన్న ఎలక్ట్రిషన్,ఫిట్టర్ లను,ఘనంగా ఉన్న సిబ్బందిని అవసరానికి అనుగుణంగా ఓ సి పి 1,ఓసిపి-2 లకు బదిలీ చేయడం,సెంటినరీ కాలనీలో గల క్వార్టర్స్ నిర్మించి చాలా కాలం అవుతున్న కారణంగా తరచూ మరమ్మత్తులు అవుతున్నాయి కాబట్టి సివిల్ విభాగం కు తగినంత మాన్ పవర్ ను ఇచ్చి క్వార్టర్ల మరమ్మత్తులను సకాలంలో చేపట్టేలా చర్యలను తీసుకోవడం,ఓసిపి-1 ఎస్ అండ్ డి విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ద్విచక్ర వాహన పార్కింగ్ కోసం షెడ్డు ను నిర్మించడం,ఆర్జీ త్రీ, ఏపీఏ ఏరియాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఆర్జీ -2 ఏరియా లోనీ ఉద్యోగులతో సమానంగా క్వార్టర్స్ కౌన్సిలింగ్ లో అవకాశం కల్పించడం,ఇష్టం లేని పదోన్నతి వద్దని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని పదోన్నతి రద్దుచేసి వారిని యధా ప్రకారం వారి డెసిగ్నేషన్ లలో కొనసాగించడం, ఓసిపి-1 ఉత్పత్తి,రోజువారి కార్యకలా పాలకు అవసరమైన స్థాయిలో డోజర్ లను అందుబాటులో ఉంచడం,వర్షపు నీరు నిలవడం వల్ల సిహెచ్పి కాంట గేట్ ప్రాజెక్ట్ ఆఫీస్ గేటు వరకు గల రహదారి,కాంపౌండ్ ఫెన్సింగ్ వెంబడి ఉన్న సైడ్ డ్రెయిన్ క్లియర్ చేయడం,వర్షపు నీరు సక్రమంగా వెళ్లి పోయేలా చర్యలు తీసుకోవడం, సెంటినరీ కాలనీలో కోతులు,వీధి కుక్కలు,పందుల బెడద విపరీతంగా పెరిగిందని కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వాటి నియంత్రణకు తక్షణ,శాశ్వత చర్యలు తీసుకోవడం,లాంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జి.తిరుపతి, కె.సాయికృష్ణ,ఎన్.శ్రీనివాస రావు,ఎస్వో టుజియం యం.రామ్మోహన్,ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్,ప్రాజెక్ట్ ఆఫీసర్లు కె.జనార్ధన్,జి.శంకర్,ఐ ఇ డిజిఎం బి.టి.మురళీకృష్ణ,సివిల్ డిజియం రాజేంద్ర కుమార్,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,ప్రాజెక్ట్ ఇంజినీర్ ప్రకాష్,సిహెచ్పి డిజియం జి.శ్రీనివాస్,ఐ టి డిప్యూటీ మేనేజర్ ఆర్.రాజేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ దేవాలయానికి సర్పంచ్ రూ.5116 ల విరాళం



**రామగిరి,ఆ(వార్త సంధ్య) ఆగస్టు 26. :** సెంటినరీ కాలనీలోని శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్ లోని మైసమ్మ దేవాలయానికి రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు రూ.5116 లు విరాళం అందించారు.దేవాలయం 10వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం పూజలు నిర్వహించారు.సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ను కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. పూజారి సముద్రాల శ్రీనివాస చార్యులు,సముద్రాల ఆదిత్య శ్రీరామ చార్యులు,పిట్టల శ్రీధరాచార్యులు హోమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ సంఘం నాయకులు ఒర్రె సురేష్, ఓర్రె.సదయ్య,అల్వాల వెంకన్న,అల్వాల తిరుపతి, బనుక అంజి,బత్తిని ఐలయ్య,ఎండీ.గఫూర్,బత్తిని హరీష్,అలువాల సందీప్,బనుక మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివరాహ స్వామి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న శ్రీను బాబు



**మంథని, (వార్త సంధ్య) ఆగస్టు 26. :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ లో స్వయంభు ఆదివరాహ స్వామి వారి జయంతి ఉత్సవాల్లో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ స్వామి ఆశీస్సులు ఉండాలని, ప్రతి కుటుంబం సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆదివరాహ స్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా స్వామి సేవల్లో విశేషంగా పాల్గొన్న వారికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో మెమెంటోలను శ్రీను బాబు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆలయ పాలక మండలి సభ్యులను, అధికారులను, ఆలయ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సత్కరించారు..


# మిడ్జిల్ లో ఘనంగా మిలాద్ ఉల్ నబీ వేడుకలు

**- మజీద్ నుంచి దర్గా వరకు ర్యాలీ**



**మిడ్జిల్, (వార్త సంధ్య) ఆగస్టు 26. :** మిడ్జిల్ మజీద్-ఎ-హుసేనీ సదర్ సాబ్ మహమ్మద్ జహంగీర్ ఆధ్వర్యంలో మిలాద్-ఉన్-నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మజీద్ నుంచి దర్గా వరకు రహదారి మార్గంలో ర్యాలీ నిర్వహించి, దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం చిన్నారులకు పెన్నులు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మజీద్ ఇమామ్ ఇర్ఫాన్ మౌలానా, మహబూబ్, మాజీ వార్డు సభ్యులు షేక్ ఉస్మాన్, జహీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిలాద్-ఉన్-నబీ ప్రాముఖ్యతను వివరిస్తూ శాంతి, సోదరభావం, మానవత్వం ప్రతి ఒక్కరిలో పెంపొందాలని ఆకాంక్షించారు. ర్యాలీ ప్రశాంతంగా కొనసాగింది.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు.. మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఆగస్టు 26. :** శాంతి, సౌభ్రాతృత్వం, ప్రేమ, ఐక్యతకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన మిలాద్-ఉన్-నబీ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని ప్రజలకు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.. ప్రవక్త మహమ్మద్ బోధనలు సమాజంలో శాంతి, మానవత్వం, సోదరభావాన్ని పెంపొందించాలని కోరుకుంటున్నాను..

## వీధిలైట్ల సమస్యను వెంటనే పరిష్కరించిన సర్పంచ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు పేరుపల్లి గ్రామ ప్రజలు







**సింగరేణి ప్రతినిధి, ఆగస్టు 26 (వార్త సంధ్య )** పేరుపల్లి సర్పంచ్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ సిబ్బంది వీధిలైట్ల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. సమస్యను పరిష్కరించడానికి గ్రామపంచాయతీ తరఫున రెండు రోజుల సమయం కోరగా,వీధిలైట్ల సమస్యను పూర్తిగా పరిష్కరించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వీధిలైట్లు పనిచేయకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గమనించి సర్పంచ్ పద్మావతి విరభద్రు వెంటనే స్పందించి సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సిబ్బంది తక్షణమే మరమ్మతు పనులు చేపట్టి వీధిలైట్లను పునరుద్ధరించారు. ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా స్పందించి, ఇచ్చిన సమయానికే సమస్యను పరిష్కరించిన సర్పంచ్ కి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే విధంగా భవిష్యత్తులో కూడా గ్రామంలోని మౌలిక వసతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.

# చేయూత పింఛన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**-అర్హులైన వారు ఆగస్టు 31లోగా దరఖాస్తు చేసుకోవాలి**

**-మీ-సేవ ద్వారా దరఖాస్తు చేసుకుని మండల కార్యాలయంలో సమర్పించాలి**



**హైదరాబాద్, వార్త సంధ్య ,ఆగస్టు 26**
తెలంగాణ ప్రభుత్వం చేయూత సామాజిక భద్రతా పింఛన్ పథకం కింద కొత్త పింఛన్లు మంజూరు చేసేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తోందని సైదాబాద్ ఎమ్మార్వో ఏ. మణిపాల్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రథమ దశలో ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, గీత కార్మికులు (తాటి, ఈత కల్లు కార్మికులు), చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, అలాగే థలసీమియా, సికిల్ సెల్ డిసీజ్, హీమోఫిలియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో దివ్యాంగులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అర్హత నిబంధనలు ప్రభుత్వం జారీ చేసిన సంబంధిత ఉత్తర్వుల ప్రకారం ఉంటాయని ఎమ్మార్వో తెలిపారు. అర్హులైన దరఖాస్తుదారులు ముందుగా మీ-సేవ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకుని, అనంతరం సంబంధిత దరఖాస్తు పత్రాలను మండల కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ 31-08-2026 వరకు ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎస్సి, ఎస్టీ డిక్లరేషన్ లో అంబేద్కర్ అభయ హస్తం పేరుతో 12అంశాలతో కూడిన వాగ్దానాలను అమలు చేయాలి,

**- మూడవాత్ రాంబల్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు లంబాడి హక్కుల పోరాట సమితి ( ఎల్ హెచ్ పి ఎస్)"నంగారా బేరి" డిమాండ్**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, వార్త సంధ్య ,ఆగస్టు 26**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేవెళ్ల డిక్లరేషన్ఆగస్టు 26- 2023 ప్రకటించింది. ప్రభుత్వం లోకి వచ్చిన వెంటనే వెంటనే మొదటి మంత్రి వర్గ సమావేశం లోనే 12అంశాలను అమలు పరుస్తామని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే చేవెళ్ల బహిరంగ సభలో ప్రకటించడం జరిగింది.
అదే సభలో చేవెళ్ల ఎస్సి,ఎస్టీ డిక్లరేషన్ పై మాట్లాడింది రేవంత్ రెడ్డి,దామోదర రాజానర్సింహా, మల్లు బట్టి విక్రమార్క, సంపత్ కుమార్,బెల్లయ్య నాయక్, నాగరిగారి ప్రితం. . పై వారిలో ఒక్క రేవంత్ రెడ్డి తప్ప మిగిలిన వారందరు దళిత,గిరిజనులే వీళ్ళు మోసం చేస్తున్నది దళిత గిరిజన జాతుల ప్రజలనే అంటే మనలనే.ఇలా మూడు సంవత్సరంలు గడుస్తున్న కాంగ్రేస్ ప్రభుత్వం దళిత,గిరిజన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కింది.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కల్పించిన రిజర్వేషన్ ల ద్వారా మంత్రులుగా,ఎంపిలుగా, ఎమ్మెల్యే లుగా, కార్పొరేషన్ చైర్మన్ లుగా కాంగ్రేస్ ప్రభుత్వంలో పని చేస్తున్న దళిత,గిరిజన రాజకీయ నాయకులు ఏ ఒక్క రోజైన దళిత గిరిజనులకు ఇస్తామన్నా పథకాలు ఎందుకు అమలు చేస్తలేరని మాట్లాడిన సందర్భాలు లేవు.సరికదా వారి పదవులను కాపాడు కోవడం కోసం పాలేరులుగా పనిచేస్తున్నారు.
అందులో భాగంగానే కాంగ్రేస్ పార్టీ చేవెళ్ల ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ ను ప్రకటించిన నేటికీ 3 సంవత్సరాలు పూర్తి అయిన (ఆగస్టు 26/2023) చేసుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు ఇంత నీచమైన ప్రభుత్వాన్ని ఇప్పటివరకు చూడలేదు దళిత గిరిజనలు అంటే ఓట్లు వేసే యంత్రాలు మాత్రమేనా ఈ రాష్ట్రంలో పాలన గాలికి వదిలేసి భూముల చుట్టూ సంపాదన వారి కుటుంబ సంపదన తప్ప ప్రజలు అభివృద్ధినీ గాలికి వదిలేసి ప్రజా పాలన పేరు మీద డ్రామాలాడుతూ ఉన్నారు. ఇలాంటి పనికిమాలిన ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని కాంగ్రెస్ పార్టీని దళిత గిరిజన ప్రజలు భూస్థాపితం చేస్తారని తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తూ ఉన్నది లేని ఎడల రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్తుందని హెచ్చరించారు.గత ప్రభుత్వం అమలు పరచిన అనేక సంక్షేమ పథకాలను యాదవిధగా కొనసాగిస్తిన్నా కాంగ్రేస్ ప్రభుత్వం దళిత బంధు స్థానంలో అమలు చేస్తామన్నా అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయడం లేదంటే కాంగ్రేస్ ప్రభుత్వానికి దళిత,గిరిజన, ప్రజల పైన ఉన్న చిత్త శుద్ధి అర్థమౌతున్నది.ఇలా ఏ రాజకీయ పార్టీ అధికారం లోకి వచ్చిన మోసపోయేది మనమే, మోసగించేది మనలానే ఇంకెన్నాళ్లు ఇలా మోసపోతూనే ఉంటాము భవిషత్తులో ఏ రాజకీయ పార్టీ మనల్ని మోసం చేయకుండా ఉండాలంటే ఈ కాంగ్రేస్ ప్రభుత్వానికి, అంబేద్కర్ అభయ హస్తం పేరుతో మన ఓట్లతో గద్దెనెక్కిన దళిత, గిరిజన, మంత్రులకు, ఎంపిలకు, ఎమ్మెల్యే లకు తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైనది.అంబేద్కర్ అభయ హస్తం లోని 12హామీల అమలు కొరకు ఐక్య ఉద్యమాలను, పోరాటాలను అంబేద్కర్ ఆలోచన విధానాల ప్రకారం ముందుకు సాగాలని దళిత, గిరిజన ప్రజలు ఐక్యమత్తంగా ఉండాలని లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ ప్రజలకు పిలుపునిస్తుంది.

# వైభవోపేతంగా అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ

**- పోచమ్మ, మహంకాళి ఆలయాల్లో వేడుక**
**- నాగోల్ గ్రామంలో పండుగ వాతావరణం**



**విగ్రహ ప్రతిష్టకు విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, బిర్లా ఐలయ్యకు జ్ఞాపికతో సత్కరిస్తున్న యెగ్గె మల్లేశం కురుమ, మహంకాళి ఆలయ కమిటీ సభ్యులు**



**వార్త సంధ్య ,ఆగస్టు 26 నాగోలు:**
నాగోలు గ్రామంలో పునర్ నిర్మితమైన పోచమ్మ, మహంకాళి దేవాలయాల్లో అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం వైభవోపేతంగా జరిగిం ది. గ్రామ పెద్ద, మాజీ ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశంకురుమ పర్యవేక్షణలో మూడురోజులుగా జరిగిన ఈ ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన బుధవారం పోచమ్మ, మహంకాళి అమ్మవార్ల విగ్రహాలను జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధీశ్వరులు శ్రీఅభినవోద్దండ విద్యాశంకరభారతీ స్వామి చేతుల మీదుగా ప్రతిష్ఠించారు. అనంతరం నేత్రోన్మీలినం, కుంభాభిషేకం, బలిదృగ్బలి, గోపూజ, దిష్టి కుంభం, అష్టదిక్పాలక బలి ఇతర పూజలను వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దీంతో నాగోల్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసిన ఆలయాల కమిటీ సభ్యులు అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో పోచమ్మ, మహంకాళి ఆలయాల కమిటీ చైర్మన్లు చింతల సురేంద్రనాథ్ యాదవ్, బద్దం మహేందర్ గౌడ్, కోశాధికారులు కొలను చంద్రశేఖర్ ఆజాద్, బద్దం నరేందర్ గౌడ్, ప్రధానకార్యదర్శులు చెరుకు చిరంజీవిగౌడ్, కందికంటి కన్నాగౌడ్, ఉపాధ్యక్షులు అనంతుల రాజారెడ్డి, రావుల రాజుగౌడ్, సంయుక్త కార్యదర్శులు చెరుకు గణేష్ గౌడ్, వస్పరి మల్లేష్, డైరెక్టర్లు పోచంపల్లి రాజేందర్ రెడ్డి, పల్లె సీతారాములుగౌడ్, పోచంపల్లి మనీష్ రెడ్డి, నాగోల్ సుధాకర్ చారి, యెగ్గె కుమార్, వస్పరి శంకర్, చెరుకు ప్రశాంత్ గౌడ్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.దర్శించుకున్న మంత్రి పొన్నం, ఇతర ప్రముఖులు నాగోల్ గ్రామంలో పునర్నిర్మితమైన మహంకాళి, పోచమ్మ ఆలయాల్లో నిర్వహించిన అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠకు ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, విశిష్ట అతిథులుగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, స్థానిక ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, సనత్ నగర్, ఉప్పల్, ఖైరతాబాద్ ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాసయాదవ్, బండారి లక్ష్మారెడ్డి, దానం నాగేందర్లతో పాటు ఇతర ప్రముఖులు విచ్చేసి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం ఆలయాల కమిటీ సభ్యులు వారిని శాలువాలతో సన్మానించి జ్ఞాపికలతో సత్కరించారు.

# ప్రేమ, సోదరభావం, ధర్మ చింతన ప్రతి మానవుడిలో ఉండాలని సూచించిన మహమ్మద్ ప్రవక్త మహమద్ ప్రవక్త గొప్ప ఆరాధ్యుడు

**- ఈద్-ఎ-మిలాద్-ఉన్-నబీ పర్వదినం సందర్భంగా గాంధీ.**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో,వార్త సంధ్య ,ఆగస్టు 26**
శ్రీ మహ్మద్ ప్రవక్త జన్మదినం రోజున జరుపుకునే ఈద్-ఎ-మిలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లోని ఖాజా నగర్ లో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ , నార్నె శ్రీనివాసరావు మరియు ముస్లిం సోదరులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేసి, అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన పియెసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ... మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ "మిలాద్-ఉన్-నబీ" శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, ప్రేమ, సోదరభావం, ధర్మ చింతన ప్రతి మానవుడిలో ఉండాలని సూచించిన మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరుకుంటూ సర్వమానవ సమానత్వం, శాంతి స్థాపనే లక్ష్యంగా సాగిన మహ్మద్ ప్రవక్త బోధనలతో స్ఫూర్తి పొందాలన్నారు... ముస్లిం సోదర, సోదరీమణులకు 'ఈద్ మిలాద్-ఉన్-నబి' శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని తెలియచేశారు.
ముస్లింలు రంజాన్, బక్రీద్ తర్వాత ఘనంగా జరుపుకునే పండుగల్లో మిలాద్ ఉన్ నబీ పండుగ ఒకటి. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం, మూడో నెల అయిన రబీ-ఉల్ అవ్వల్ మాసంలో 12వ రోజున మిలాద్ ఉన్ నబీ వేడుకలను జరుపుకుంటారు. అరబిక్ భాషలో మిలాద్ లేదా మౌలిద్ అంటే మహమ్మద్ పుట్టినరోజు అని మహ్మద్ ప్రవక్తను స్మరించుకుంటూ, తన బోధనలు, మానవత్వం, కరుణ, సోదరభావం వంటి విలువలను గుర్తు చేసుకుంటూ ఈ వేడుకలను జరుపుకుంటారు, ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం, అల్లాహ్ ప్రపంచ శాంతి కోరుతూ చివరి ప్రవక్తగా మహమ్మద్ ఎంపికయ్యాడు. ముస్లిములందరూ అత్యంత పవిత్ర గ్రంథంగా భావించే ఖురాన్ గ్రంథంలో వీటి గురించి పేర్కొనబడింది. ప్రవక్త మహమ్మద్ ను విశ్వ శాంతి కోసం అల్లాహ్ నియమించారని, అందుకే తను జన్మించిన రోజున, ఆయనను స్మరించుకుంటూ ఈద్-ఎ-మిలాద్-ఉన్-నబీ పండుగను జరుపుకుంటారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.3,00,000/- మూడు లక్షల రూపాయల విలువ గల ఎల్వోసీ ని అందచేసిన పియేసి చైర్మన్ ఆకపూడి గాంధీ



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, వార్త సంధ్య ,ఆగస్టు 26**
హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్ కాలనీ కి చెందిన శ్రీనాథ్ రెడ్డి కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ఎల్వోసి ద్వారా ద్వారా మంజూరైన 3,00,000/- మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన ఎల్వోసీ మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి అందచేసిన పియెసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.
ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో శ్రీచికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.
హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్ కాలనీ కి చెందిన శ్రీ శ్రీనాథ్ రెడ్డి గారికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 3,00,000/- మూడు లక్షల రూపాయలు మంజూరి అయినవి అని్రూజ చైర్మన్ గాంధీ గారు తెలియచేశారు.

# డా. ఎన్.ఎస్. హార్డికర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**హైదరాబాద్ వార్త సంధ్య ,ఆగస్టు 26**
కాంగ్రెస్ సేవాదళ్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎన్.ఎస్. హార్డికర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి లిక్కి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.తుర్కయంజాల్ మరియు సికింద్రాబాద్‌లోని క్లాక్ టవర్, చిలకలగూడ చౌరస్తా ప్రాంతాల్లో సుమారు 300 మందికి టిఫిన్లు, భోజనాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షురాలు పడాల సంగీత, కొత్తకురుమ శివకుమార్, మంగమ్మ, రవి ప్రసాద్, విజయ్ రాయల్, పద్మ, రీటాతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.
డాక్టర్ ఎన్.ఎస్. హార్డికర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, సమాజంలోని నిరుపేదలకు, అవసరంలో ఉన్న వారికి సేవ చేయడమే కాంగ్రెస్ సేవాదళ్ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో విజేత స్టడీ హాల్ ప్రారంభం



**ఇబ్రహీంపట్నంవార్త సంధ్య ,ఆగస్టు 26**
విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు మెరుగైన చదువుకునే వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో పోలే రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజేత స్టడీ హాల్‌ను బుధవారం ప్రారంభించారు.
స్టడీ హాల్ ప్రారంభోత్సవానికి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు, యువత హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణంలో చదువుకునే అవకాశం ఎంతో అవసరమని అన్నారు. విజేత స్టడీ హాల్ ద్వారా విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.
యువత తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుని స్టడీ హాల్‌ను ఉపయోగించుకోవాలని, కష్టపడి చదివి ఉద్యోగ, పోటీ పరీక్షల్లో విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ సర్పంచ్ చిక్కుడు వెన్నెల--శేఖర్, ఉప సర్పంచ్ కాలే అనిత--రమేష్, మాజీ సర్పంచ్ ఎం.డి. హబీబ్, మాజీ ఉప సర్పంచ్ కావలి జగన్,వార్డు సభ్యులు, శివ,సత్యనారాయణ, సంజీవ్ రెడ్డి, రాజు, చిక్కుడు పావని--వెంకటేష్, సోమరాజు అరవింద్, యువ నాయకులు కాలే కుమార్, సోమరాజు శివ తదితరులు పాల్గొన్నారు.

వార్త సంధ్య


## లడాఖ్‌లో 22వేల ఫీట్ల ఎత్తు నుంచి.. మిలిటరీ పారాచూట్‌ను పరీక్షించిన డీఆర్డీవో



**లడాఖ్ (వార్త సంధ్య) ఆగస్టు 26. :**
మిలిటరీ కంబాట్ పారాచూట్ సిస్టమ్ ను డీఆర్డీవో లడాఖ్‌లో విజయవంతంగా పరీక్షించింది. ప్రపంచంలోని అత్యంత ఎత్తైన డ్రాప్ జోన్‌లో ఆ పరీక్ష చేపట్టారు. లడాఖ్‌లోని నియంత్రణ రేఖ వద్ద ఉన్న న్యోమా ప్రాంతంలో ఈ ట్రయల్స్ నిర్వహించారు. ఇటీవల భారతీయ వైమానిక దళం న్యోమా ప్రాంతంలో ఓ ఎయిర్‌బేస్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ ఆపరేషన్స్ కోసం ఆ ఎయిర్‌బేస్‌ను వాడనున్నారు. ప్రపంచంలోని ఎత్తైన ఎయిర్‌బేస్‌ల్లో ఇది ఒకటిగా నిలుస్తుంది. ఆగ్రాలోని డీఆర్డీవో ఏరియల్ డెలివరీ రీసర్చ్, డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌తో పాటు బెంగుళూరులోని డిఫెన్స్ బయోఇంజినీరింగ్ అండ్ ఎలక్ట్రోమెడికల్ ల్యాబ్ ఈ కొత్త తరహా మిలిటరీ పారాచూట్‌ను డిజైన్ చేసి డెవలప్ చేశాయి. ట్రయల్స్ సమయంలో.. వింగ్ కమాండర్ రాహుల్, చీఫ్ టెస్ట్ జంపర్ ఆర్జే సింగ్, ఎండబ్ల్యూఓ వివేక్ తివారిలు.. మిలిటరీ పారాచూట్ ద్వారా సముద్ర మట్టానికి సుమారు 22 వేల ఫీట్ల ఎత్తు నుంచి దూకినట్లు డీఆర్డీవో పేర్కొన్నది.

## ఆర్ఎస్ఎస్ ర్యాలీకి సపోర్టు ఇవ్వను..

**- కానీ ఆ ఈవెంట్‌ను రద్దు చేయలేం: న్యూయార్క్ సిటీ మేయర్**



**న్యూయార్క్ (వార్త సంధ్య) ఆగస్టు 26.**
రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ ప్రస్తుతం న్యూయార్క్‌లో పర్యటిస్తున్నారు. మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో ఆయన ఓ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అయితే ఆ ర్యాలీకి తాను మద్దతు ఇవ్వడం లేదని న్యూయార్క్ సిటీ మేయర్ జోహ్రాన్ మామ్‌దానీ అన్నారు. కానీ ఆ ఈవెంట్‌ను రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి లేదని ఆయన అన్నారు. ఆగస్టు 29వ తేదీన ఈ కార్యక్రమం జరగాల్సి ఉన్నది. ఆర్ఎస్ఎస్ ప్రచార కార్యక్రమంలో పాల్గొనేందుకు భగవత్ అమెరికా చేరుకున్నారు. న్యూయార్క్‌లో జరిగే యూనివర్సల్ వన్‌నెస్ ప్రోగ్రామ్‌లో ఆయన పాల్గొంటారు. సుమారు 5వేల మంది ఆ కార్యక్రమానికి హాజరవుతారు. ఓ ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న మామ్‌దానీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ ఈవెంట్‌కు మద్దతు ఇవ్వడం లేదని, కానీ ఆ ఈవెంట్‌ను రద్దు చేసే న్యాయపరిధి తమకు లేదని ఆయన అన్నారు. ఎంఎస్జీ వద్ద జరిగే ర్యాలీని రద్దు చేయాలని నిరసనలు జరుగుతున్న నేపథ్యంలో ఆ అంశంపై మామ్‌దానీ స్పందించారు. ఈ సిటీకి తాను తొలి భారత–అమెరికా సంతతి మేయర్ వ్యక్తిని అని, మా అమ్మ ఫ్యామిలీ ఇంకా భారత్‌లోనే ఉందని మామ్‌దానీ అన్నారు. భారత్ బహుళత్వ సమాజం అని, సెక్యులర్ దేశమని, ఇలాంటి అంశాలనే తన కుటుంబం తనకు నేర్పినట్లు ఆయన చెప్పారు. కానీ ఆ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఓ ఉద్యమం సాగుతోందని, దాన్ని వ్యతిరేకిస్తున్నట్లు న్యూయార్క్ సిటీ మేయర్ తెలిపారు. ఎంఎస్జీలో జరిగే ఈవెంట్‌ను వ్యతిరేకిస్తూ అనేక మత సంఘాలు, పౌర హక్కుల సంఘాలు న్యూయార్క్ సిటీ హాల్‌లో మీడియా సమావేశాన్నినిర్వహించాయి. మోహన్ భగవత్ పాల్గొనే ఆర్ఎస్ఎస్ ఈవెంట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హిందూస్ ఫర్ హ్యూమన్ రైట్స్, ఇండియన్ అమెరికన్ ముస్లిం కౌన్సిల్, ఇంటర్‌ఫెయిత్ సెంటర్ ఆఫ్ న్యూయార్క్ సంస్థలు కూడా ఈ మీట్‌కు హాజరయ్యాయి. యునివర్సల్ వన్‌నెస్ సెలబ్రేషన్ ఈవెంట్‌ను ఏహెడ్ ఫోరమ్ నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమంలోనే భగవత్ పాల్గొననున్నారు. ప్రపంచం అంతా ఒకటే కుటుంబం అన్న సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా వ్యక్తం చేయనున్నారు.

## ప్రధాని మోదీ రాజీనామా చేయాలంటూ ఆరేళ్ల బాలుడి డిమాండ్



**న్యూఢీల్లి (వార్త సంధ్య) ఆగస్టు 26. :**
బీహార్‌లో బీపీఎస్సీ 70వ పరీక్ష అక్రమాలను నిరసిస్తూ విద్యార్థులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, సీఎం సామ్రాట్ చౌదరి రాజీనామా చేయాలని పోస్టర్ పట్టుకున్న ఆరేళ్ల బాలుడిని పోలీసులు అక్కడి నుంచి అదుపులోకి తీసుకున్నారు. ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరోవైపు విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్, జలఫిరంగులు ప్రయోగించడంతో పలువురు గాయపడ్డారు.

# ఆకాశంలో అద్భుత దృశ్యం..
# రకరకాల రంగుల్లో మేఘాలు..!

**న్యూఢీల్లి (వార్త సంధ్య) ఆగస్టు 26. :**
ఆకాశం లో ఒక అద్భుతమైన, అరుదైన దృశ్యం కనువిందు చేసింది. లధఖ్ గగనతలంపై మేఘాలు గులాబీ , ఆకుపచ్చ , నీలం లాంటి ఇంద్రధనస్సు వర్ణాలతో ప్రకాశవంతంగా మెరిశాయి. ఈ అసాధారణ దృగ్విషయాన్ని చూసి స్థానికులు, పర్యాటకులు ఆశ్చర్యచకితులయ్యారు. ఆ ప్రాంతంలో పర్యటిస్తున్న యోగా శిక్షకురాలు ప్రేరణా దలాల్ ఈ దృశ్యాన్ని తన కెమెరాలో బంధించి, ఇన్‌స్టాగ్రామ్ లో పంచుకున్నారు. ఎత్తయిన పర్వతాల నేపథ్యంలో గులాబీ, ఆకుపచ్చ, నీలం, ఊదా రంగుల్లో మెరుస్తున్న మేఘాల ఫొటోలు, వీడియోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. “లడఖ్ హిమానీనదాలపై డ్రోన్ షాట్ తీస్తుండగా ఇది నా కంటపడింది. ఆకాశంలో మేఘాలు ఇంద్రధనుస్సు రంగులను సంతరించుకున్నాయి. నేను చూస్తున్నది నిజమో.. కాదో..! అని మొదట నాకే అర్థం కాలేదు” అని ఆమె తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ అద్భుత దృశ్యం దాదాపు



రెండు గంటలకుపైగా కొనసాగిందని, వివిధ పర్వత ప్రాంతాల నుంచి కూడా ఇది స్పష్టంగా కనిపించిందని ఆమె తెలిపారు. శాస్త్రీయ పరిభాషలో ఈ దృగ్విషయాన్ని “క్లౌడ్ ఇరిడెసెన్స్” లేదా “రెయిన్‌బో క్లౌడ్స్” అని పిలుస్తారు. మేఘాల్లోని చిన్న నీటి బిందువులు లేదా మంచు స్ఫటికాల ద్వారా సూర్యరశ్మి వక్రీభవనం చెందినప్పుడు కాంతి వేర్వేరు రంగులుగా విడిపోయి ఇలా కనిపిస్తుంది. ఇది సాధారణ ఇంద్రధనస్సులా కాకుండా, మేఘాల అంతర్భాగంలోనే ఏర్పడుతుంది. లడఖ్ సముద్ర మట్టానికి అత్యంత ఎత్తులో ఉండటం, అక్కడి గాలిలో స్వచ్ఛత ఎక్కువగా ఉండటంవల్ల ఇలాంటి దృశ్యాలు ఆవిష్కృతమవడానికి అనుకూల పరిస్థితులు ఉంటాయి. సామాజిక మాధ్యమాల్లో ఈ ఫొటోలు చూసిన కొందరు వీటిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సృష్టించిందేమోనని సందేహం వ్యక్తం చేశారు. అయితే, ఫ్యాక్ట్ చెకర్లు ఈ చిత్రాలను పరిశీలించి అవి వాస్తవమైనవేనని ధృవీకరించారు. జన్‌స్కార్ సమీపంలో కూడా ఇలాంటి వర్ణరంజిత మేఘాలను వీక్షించామని పలువురు నెటిజన్లు వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ అద్భుత దృశ్యాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

# కృతిసనన్ దుస్తుల వివాదం..

**- కృతికి రాహుల్‌గాంధీ మద్దతు..**
**- ‘అన్నా ఆగే’ అంటూ కంగనా కౌంటర్..!**

**న్యూఢీల్లి (వార్త సంధ్య) ఆగస్టు 26. :**
నటి కృతి సనన్ నటించిన ఓ రాఖీ పండుగ యాడ్ లో ఆమె ధరించిన దుస్తులపై వివాదం కొనసాగుతోంది. ఈ వివాదంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ .. నటి , బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ పరస్పర విమర్శలు చేసుకోవడంతో ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంది. కృతికి రాహుల్‌గాంధీ మద్దతు తెలుపగా.. కంగనా రనౌత్ ‘వెయిట్ బ్రో ’ అంటూ కౌంటర్ ఇచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. ఓ నగల బ్రాండ్ రాఖీ పండుగ కోసం రూపొందించిన యాడ్‌లో కృతి సనన్ నటించారు. అందులో ఆమె ధరించిన ఇండో–వెస్ట్రన్ డ్రెస్ పట్ల సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై బీజేపీ ఎంపీ కంగనా రనౌత్



స్పందిస్తూ “రాఖీ కట్టేటప్పుడు బికినీ, లోదుస్తులు ధరించాల్సిన అవసరం ఏముంది..? ఈ యాడ్ ఉద్దేశపూర్వకంగానే అసహ్యంగా ఉంది” అని వ్యాఖ్యానించారు. ఈ విమర్శలపై స్పందించిన కృతి సనన్ “సంస్కృతి, సంప్రదాయాలు గుండెల్లో ఉంటాయి కానీ, దుస్తుల్లో కాదు. మహిళలు ఏం ధరించాలో చెప్పడం ఎప్పుడు ఆపుతారు..?” అని ప్రశ్నించారు. ఈ పోస్టును షేర్ చేసిన రాహుల్ గాంధీ.. “ఒక మహిళ ఏం ధరించాలి..? ఎక్కడికి వెళ్లాలి..? అనేది ఆమె ఇష్టం. మహిళ తన స్వేచ్ఛను వినియోగించుకున్నందుకు ట్రోల్ చేయడం ఆపండి” అని పేర్కొంటూ SmashThePatriarchy’ అనే హ్యాష్‌ట్యాగ్‌ను జోడించారు. రాహుల్ వ్యాఖ్యలపై కంగనా రనౌత్ తీవ్రంగా స్పందించారు. బీజేపీ చేసిన ఓ పోస్టును షేర్ చేస్తూ.. “బ్రో.. వెయిట్, భారత్ మాతా కీ జై. మొదలు పెడదాం” అని కౌంటర్ ఇచ్చారు. అంతేగాక ఆ పోస్టులో ట్రిపుల్ తలాక్, మహిళా రిజర్వేషన్ బిల్లు, షా బానో కేసు, కర్ణాటక కేబినెట్‌లో మహిళా మంత్రులు లేకపోవడం వంటి అంశాలను ప్రస్తావిస్తూ మహిళల హక్కులపై కాంగ్రెస్ వైఖరిని ప్రశ్నించారు. దాంతో ఓ యాడ్‌తో మొదలైన వివాదం కాంగ్రెస్, బీజేపీల మధ్య రాజకీయ విమర్శలకు దారితీసింది.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే
# పేద మహిళలకు ఏటా రూ.40 వేలు

**న్యూఢీల్లి (వార్త సంధ్య) ఆగస్టు 26. :**
అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడటంతో ఉత్తరప్రదేశ్ లో అధికార బీజేపీ, సమాజ్‌వాదీ పార్టీ ల మధ్య హామీల పోరు తీవ్రస్థాయికి చేరింది. రాష్ట్రంలో మూడోసారి పీఠాన్ని దక్కించుకోవాలని సీఎం యోగి ఆదిత్యనాథ్ వ్యూహాలు రచిస్తున్నారు. మరోవైపు ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలని అఖిలేశ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ వ్యూహ రచన చేస్తోంది. ఈ క్రమంలో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎస్పీ హామీలు గుప్పిస్తోంది. యోగి ఆదిత్యనాథ్ మహిళల సంక్షేమం కోసం ఇప్పటికే కీలక ప్రకటనలు చేశారు. 60 ఏళ్లు దాటిన మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించనున్నట్లు తెలిపారు. అంతేకాదు 12వ తరగతి పూర్తయిన 25 లక్షల మంది బాలికలకు ఉచితంగా



ల్యాప్‌టాప్‌లు అందిస్తామని ప్రకటించారు. వీటితోపాటు ‘రాణి లక్ష్మీబాయి పథకం’ ద్వారా విద్యార్థినులకు 50 వేల ఉచిత స్కూటీలను పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టంచేసింది. మరోవైపు అధికార పార్టీకి గట్టి పోటీ ఇస్తూ అఖిలేశ్ యాదవ్ ‘స్త్రీ సమ్మాన్ సమృద్ధి యోజన’ వేదికగా 10 భారీ హామీలతో ముందుకు వచ్చారు. పేద మహిళలకు ఏటా రూ.40 వేలు ఆర్థిక సాయం అందించడమే కాకుండా, రాబోయే రోజుల్లో ఈ మొత్తాన్ని పెంచుతామని మాటిచ్చారు. ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, ప్రతి నెలా రెండు రోజుల ప్రత్యేక సాధారణ సెలవులు, వితంతువులు, నిరుపేదలకు శాశ్వత గృహాల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. విద్యా రంగానికి సంబంధించి 12వ తరగతి బాలికలకు ఉచిత ల్యాప్‌టాప్‌లు, ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి ఫీజు మాఫీ, ప్రైవేట్ బడుల్లో సగం ఫీజు భరిస్తామని తెలిపారు. ప్రతి తహసీల్‌లో పీజీ కళాశాల, జిల్లాకో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడంతోపాటు, మూతపడిన 26 వేల పాఠశాలలను తిరిగి తెరిపిస్తామని, మహిళలపై నేరాల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులను నెలకొల్పుతామని వెల్లడించారు.

# పాక్‌లోని కిరాణా న్యూక్లియర్
# సైట్‌ను టార్గెట్ చేయలేదు

**- సీడీఎస్ మాజీ చీఫ్ అనిల్ చౌహాన్**

**న్యూఢీల్లి(వార్త సంధ్య) ఆగస్టు 26. :**
ఆపరేషన్ సింధూర్ సమయంలో.. పాకిస్థాన్‌లోని కిరాణా హిల్స్‌లో ఉన్న న్యూక్లియర్ సైట్‌ను తాము టార్గెట్ చేయలేదని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ మాజీ జనరల్ అనిల్ చౌహాం తెలిపారు. కిరాణా హిల్స్ పాకిస్థాన్‌కు చెందిన అణ్వస్త్ర కేంద్రాలు ఉన్న విషయం తెలిసిందే. అయితే ఆ కొండ ప్రాంతాల్లో లాయిటరింగ్ మ్యునిషన్ ఏదైనా అనుకోకుండా ఢీకొని ఉంటుందని అనిల్ చౌహాన్ అభిప్రాయపడ్డారు. ఆపరేషన్ సిందూర్ .. ఆ తదనంతరం అన్న అంశంపై చౌహాన్ మాట్లాడారు. సర్గోదాలో ఉన్న టార్గెట్లను పేల్చేందుకు లాయిటరింగ్ మ్యునిషన్స్‌ను మోహరించామని, అయితే ప్రొపల్షన్ సామర్థ్యం తగ్గడం వల్ల బహుశా ఏదైనా డ్రోన్ ఆ కొండల్ని ఢీకొని ఉంటుందని ఆయన అన్నారు. తాము కిరాణా హిల్స్‌ను టార్గెట్ చేయలేదని, అక్కడ ఏం ఉందో కూడా తమకు తెలియదని గతంలో డీజీఏఓ ఎయిర్ మార్షల్ ఏకే భారతి పేర్కొన్న విషయాన్ని అనిల్ చౌహాన్ సమర్థించారు. పెహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో




పాటు పాకిస్థాన్‌లో ఉన్న 9 ఉగ్ర కేంద్రాలను భారత్ పేల్చివేసింది. 2005లో జరిగిన ఆపరేషన్ సింధూర్‌లో సుమారు 100 మంది వరకు ఉగ్రవాదులు హతమయ్యారు. అయితే ఈ ఆపరేషన్‌లో భాగంగా సర్గోదా ఎయిర్‌బేస్‌ను ఇండియా టార్గెట్ చేసింది. కానీ కిరాణా హిల్స్ ఏరియాలో ఉన్న అండర్‌గ్రౌండ్ న్యూక్లియర్ స్టోరేజ్ ఫెసిలిటీతో ఆ ఎయిర్‌బేస్‌కు లింకు ఉన్నట్లు ఆ తర్వాత వెల్లడైంది. వివేకానంద ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఈవెంట్‌లో ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ ఇంకా కొనసాగుతోందని, కానీ ఆ ఆపరేషన్‌కు చెందిన ప్రధాన దశలు పూర్తి అయినట్లు జనరల్ చౌహాన్ చెప్పారు. గత ఏడాది ఏప్రిల్ 29వ తేదీన ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన మీటింగ్‌కు చెందిన కీలక అంశాలను కూడా ఆయన వెల్లడించారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పాలని, ఊహించని రీతిలో చర్యలు తీసుకోవాలని, సీమాంతర ఉగ్రవాదాన్ని సహించేది లేదని మోదీ తమకు చెప్పినట్లు జనరల్ చౌహాన్ పేర్కొన్నారు. మీరు సమయం తీసుకుని ఆపరేషన్ చేపట్టాలని, కానీ వైఫల్యం ఉండకూడదని ఆయన అన్నారు. ఆపరేషన్ సక్సెస్ అయినట్లు భారత్ వద్ద ఆధారాలు కూడా ఉండాలని మోదీ చెప్పినట్లు గుర్తు చేశారు. బహవల్‌పూర్‌లో ఉన్న టార్గెట్‌ను పేల్చేందుకు ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు. పౌరులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు రాత్రిపూట దాడి చేసినట్లు చెప్పారు.

vaartha sandhya
వార్త సంధ్య

# టాలీవుడ్‌లో కొత్త సెంటిమెంట్..

## - రెండు అక్షరాల టైటిల్స్ కోసం స్టార్ హీరోల పోటీ!




సినీ పరిశ్రమలో సెంటిమెంట్లు, ట్రెండ్స్ ఎప్పటికప్పుడు మారుతుంటాయి. ఒకప్పుడు హీరో పేరు, మరికొన్నిసార్లు కథకు సంబంధించిన పదం.. ఇలా రకరకాల ఫార్ములాలు సినిమా టైటిల్స్ విషయంలో ట్రెండ్ అయ్యాయి. అయితే ప్రస్తుతం టాలీవుడ్‌లో మరో కొత్త ట్రెండ్ కనిపిస్తోంది. షార్ట్ అండ్ స్వీట్‌గా ఉండే రెండు అక్షరాల టైటిల్స్‌పై మేకర్స్ ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు. సింపుల్‌గా ఉండటంతో పాటు ప్రేక్షకులకు ఈజీగా గుర్తుండిపోవడమే దీనికి ప్రధాన కారణంగా తెలుస్తోంది.ఇటీవల వచ్చిన కొన్ని సినిమాలు చిన్న టైటిల్స్‌తోనే బాక్సాఫీస్ వద్ద తమ సత్తా చాటడంతో.. ఇదే ఫార్ములాను పలువురు స్టార్ హీరోలు, దర్శకులు ఫాలో అవుతున్నట్లు కనిపిస్తోంది. సోషల్ మీడియా, డిజిటల్ ప్రమోషన్స్ పెరిగిన ఈ రోజుల్లో చిన్నగా, పవర్‌ఫుల్‌గా ఉండే టైటిల్స్ సినిమాకు మరింత గుర్తింపు తీసుకొస్తాయని మేకర్స్ భావిస్తున్నారు.రామ్ చరణ్--బుచ్చిబాబు కాంబినేషన్‌లో వచ్చిన 'పెద్ది' టైటిల్ చాలా చిన్నదే అయినప్పటికీ సినిమాపై మంచి క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. అలాగే లోకేష్ కనకరాజ్ హీరోగా తెరకెక్కిన 'డీసీ' కూడా షార్ట్ టైటిల్‌తోనే ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. ఇక పవన్ కళ్యాణ్ కెరీర్‌లో కీలకమైన కంబ్యాక్ మూవీగా వచ్చిన 'ఓజీ' టైటిల్ కూడా రెండు అక్షరాల ఫార్ములాలోనే వచ్చింది. సినిమా విడుదలకు ముందే ఈ టైటిల్ అభిమానుల్లో భారీ క్రేజ్‌ను సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ విజయంతో పవన్ కళ్యాణ్‌కు కూడా ఈ సినిమా మంచి ఊరటనిచ్చింది. ఇప్పుడు ఇదే సెంటిమెంట్‌ను పలువురు టాప్ హీరోల సినిమాలకు కూడా కొనసాగిస్తున్నారు. ప్రభాస్--హను రాఘవపూడి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ పీరియాడిక్ చిత్రానికి 'ఫౌజీ' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. మెగాస్టార్ చిరంజీవి--బాబీ కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమాకు కూడా 'కాక' అనే షార్ట్ టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు అల్లరి నరేష్ సహా పలువురు హీరోల సినిమాల విషయంలోనూ చిన్న, క్యాచీ టైటిల్స్‌కు ప్రాధాన్యత పెరుగుతోంది. దీంతో టాలీవుడ్‌లో షార్ట్ టైటిల్స్ ట్రెండ్ మరింత బలపడుతోంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్--అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రానికి 'రాకా' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేసినట్లు సమాచారం. అల్లు అర్జున్ సినిమా కావడంతో ఈ టైటిల్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.అదే విధంగా గోపీచంద్ హీరోగా తెరకెక్కుతున్న కొత్త సినిమాకు 'సింగ' అనే చిన్న టైటిల్‌ను లాక్ చేసినట్లు తెలుస్తోంది. ఇలా వరుసగా స్టార్ హీరోల సినిమాలకు చిన్న టైటిల్స్ రావడం ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే కేవలం టైటిల్ చిన్నగా ఉన్నంత మాత్రాన సినిమా హిట్ అవుతుందని చెప్పలేం. కథ, కంటెంట్, హీరో ఇమేజ్, ప్రమోషన్, ప్రేక్షకుల స్పందన వంటి అంశాలే అసలు విజయాన్ని నిర్ణయిస్తాయి.

## మైథలాజికల్ మూవీలో తమన్నా..

# ఆసక్తికరంగా 'ది వీవాన్' టీజర్!




బాలీవుడ్ హ్యాండ్సమ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న మైథలాజికల్ ఫాంటసీ థ్రిల్లర్ "ది వీవాన్" . దీపక్ మిశ్రా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి అరుణాభ్ కుమార్ కథను అందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు బాలాజీ మోషన్ పిక్చర్స్ ది వైరల్ ఫీవర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాయి. సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా నుంచి తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.ఈ టీజర్ చూస్తుంటే.. సూర్యాస్తమయం తర్వాత ఎక్కడికి వెళ్లడం నిషిద్ధమో.. కథ అక్కడి నుంచే మొదలవుతుంది" అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఎవరైతే రాత్రి సమయంలో ఆ అడవిలోకి వెళ్తారో వారు తిరిగి రారనే ఒక దట్టమైన చీకటి శక్తి, రహస్యాల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఇందులో సిద్ధార్థ్ మల్హోత్రా ఇప్పటివరకు చూడని సరికొత్త యాక్షన్ అవతార్‌లో కనిపించగా, ఆయనకు ఆ అడవికి మధ్య ఏదో గూఢమైన సంబంధం ఉందని తమన్నా పాత్ర చెబుతుంది. టీజర్ చివర్లో వచ్చే విజువల్స్ దైవిక శక్తులు మరియు పురాణాల నేపథ్యాన్ని గుర్తుచేసేలా ఉన్నాయి. ఈ చిత్రంలో సిద్ధార్థ్, తమన్నాలతో పాటు సునీల్ గ్రోవర్, మనీష్ పాల్, శ్వేతా తివారీ మరియు అనూప్ సోని తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## ఇలాంటి రోజు వస్తుందని

# కలలో కూడా అనుకోలేదు..

బాలీవుడ్ సినిమాలతో కెరీర్ ప్రారంభించి ఆతర్వాత తెలుగులో స్టార్ డమ్ సొంతం చేసుకున్న హీరోయిన్ శోభిత దూళిపాళ్ల. ఈ అమ్మడు తెలుగు అమ్మాయే అని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. గుంటూరు జిల్లా తెనాలికి చెందిన మూలాలున్న శోభిత, విశాఖపట్నంలో పుట్టి పెరిగింది. చదువు పూర్తయ్యాక మోడల్ గా కెరీర్ ప్రారంభించింది శోభిత. ఆతర్వాత మోడలింగ్ మొదలు పెట్టింది శోభిత. ఆతర్వాత సినిమాల మీద ఇష్టంతో హీరోయిన్ గా మారిపోయింది. అలాగే ఈ అమ్మడు 2013లో 'ఫెమినా మిస్ ఇండియా ఎర్త్' కిరీటాన్ని గెల్చుకుని దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది శోభిత. ఆ తర్వాత బాలీవుడ్ లోకి హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. తన అందం, అభినయంతో మంచి నటిగానూ గుర్తింపు తెచ్చుకుంది.తెలుగులో అడివి శేష్ హీరోగా వచ్చిన 'గూఢచారి' సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించింది శోభిత. ఆ తర్వాత కూడా పలు సూపర్ హిట్ సినిమాలు, వెబ్ సిరీసుల్లో నటించి మెప్పించిందీ అందాల తార. ఇదే క్రమంలో టాలీవుడ్ హీరో అక్కినేని నాగచైతన్యతో ప్రేమలో పడింది శోభిత. చాలా ఏళ్ల పాటు ప్రేమలో మునిగి తేలిన ఈ జంట రెండేళ్ల క్రితం ఒక్కటయ్యారు. 2024 డిసెంబర్ 4న హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో నాగ చైతన్య-శోభితల వివాహం అత్యంత వైభవంగా జరిగింది. పెళ్లి తర్వాత శోభిత సినిమాలకు గ్యాప్ ఇచ్చింది.కాగా పెళ్లి తర్వాత సినిమాలు బాగా తగ్గించేసిన శోభిత సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టివ్ గా ఉంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో శోభిత కొన్ని ఎమోషనల్ కామెంట్స్ చేస్తుంది. ఇలాంటి రోజు వస్తుందని కలలో కూడా అనుకోలేదశోభిత తెలిపింది. పెళ్ళైన వెంటనే నేను సినిమా షూటింగ్ కోసం తమిళనాడు వెళ్లాల్సి వచ్చిందని తెలిపింది శోభిత. కేవలం నెలకొకసారి మాత్రమే చైతూను కలిసేదాన్ని.. ఇద్దరం సినిమా ఫీల్డ్ లో ఉండటం వల్ల లైఫ్ ను బ్యాలెన్స్ చేయడం సవాలుగా మారింది. అయితే కొన్ని నెలలకే కొత్త జీవితానికి అలవాటు పడిపోయాం.. మా వైవాహిక బంధాన్ని మరింత బలంగా మార్చుకున్నాం అని చెప్పుకొచ్చింది శోభిత. చిన్నతనం నుంచి నా పెళ్లి గ్రాండ్ గా జరగాలని కలలు కనేదాన్ని.. అయితే ఈ రాష్ట్రం అబ్బాయిని కాకుండా వేరే రాష్ట్రం అబ్బాయిని పెళ్లి చేసుకోవాలనుకున్నా.. ఓ హీరోని పెళ్లి చేసుకుంటా అని అస్సలు అనుకోలేదు. ఓ హీరో నా భర్తగా వస్తాడని అస్సలు ఊహించలేదు. కానీ అదృష్టవశాత్తు అది జరిగింది అంటూ ఆనందం వ్యక్తం చేసింది శోభిత.

# బికినీతో రక్షాబంధన్ యాడ్


## విమర్శల వెల్లువతో సోషల్ మీడియా నుంచి తొలగింపు



ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్ 'గీవా' ఇటీవల విడుదల చేసిన రక్షాబంధన్ ప్రకటన సోషల్ మీడియాలో తీవ్ర వివాదానికి దారితీసిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ నటి కృతిసనన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ యాడ్ సోషల్ మీడియాలో వైరల్ అయిన వెంటనే, పలువురు నెటిజన్లు మరియు కొన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. హిందూ సంప్రదాయాలను, పవిత్రమైన రక్షాబంధన్ పండుగను తప్పుగా చిత్రీకరించేలా ఈ ప్రకటన ఉందంటూ వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. పండుగ పవిత్రతకు భంగం కలిగించేలా యాడ్ కంటెంట్ ఉందంటూ బ్రాండ్‌పై విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో వ్యతిరేకత పెరగడంతో అప్రమత్తమైన 'గీవా' యాజమాన్యం తక్షణమే స్పందించింది. వివాదాస్పదమైన ఆ ప్రకటనను అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు, మీడియా మాధ్యమాల నుంచి పూర్తిగా తొలగిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ వివాదంపై వివరణ ఇస్తూ జీవా సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు పండుగలపై మాకు అత్యంత గౌరవం ఉంది. ఎప్పుడూ కుటుంబ సభ్యులందరితో కలిసి పండుగలను ఆనందంగా జరుపుకోవడాన్ని నమ్మే మా బ్రాండ్, ఈసారి ఆ ఆనందాన్ని పెంపుడు జంతువులకు కూడా విస్తరించాలనే మంచి ఉద్దేశంతో ఈ కాన్సెప్ట్‌ను రూపొందిం చాము. అయితే, మా తాజా ప్రకటన సమాజంలోని కొన్ని వర్గాల మనోభావాలను అనుకోకుండా గాయపరిచినట్లయితే, అది మా ఉద్దేశం కానే కాదు. అందరి మనోభావాలను, నమ్మకాలను గౌరవిస్తూ ఆ ప్రకటనను వెనక్కి తీసుకుంటున్నాము అని సంస్థ స్పష్టం చేసింది.


# ఇరుముడి నిలిపివేతపై ప్రేక్షకుల ఆందోళన

నారాయణపేట జిల్లా మక్తల్‌లో స్థానిక వెంకటరమణ థియేటర్ వద్ద బుధవారం ఉదయం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎంతో ఆసక్తిగా తిలకించాలనుకున్న రవితేజ 'ఇరుముడి' చిత్రాన్ని ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అకస్మాత్తుగా నిలిపివేయడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన ప్రేక్షకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమాను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ థియేటర్ గేటు ఎదురుగా బైఠాయించి పెద్దఎత్తున ధర్నా చేపట్టారు. గత రెండు రోజులుగా ఈ సినిమా కోసం జనం భారీగా పోటెత్తుతున్నారు. తమ సొంత పనులను సైతం పక్కన పెట్టి థియేటర్‌కు చేరుకుంటున్నప్పటికీ, టికెట్లు దొరక్క నిరాశతో వెనుదిరగాల్సి వస్తోందని ప్రేక్షకులు వాపోయారు. కనీసం నేడైనా సినిమా చూసే అవకాశం ఉంటుందని ఆశతో వస్తే, ప్రదర్శన రద్దు చేశారన్న వార్త వారిని నిరుత్సాహానికి గురిచేసింది. అవసరమైతే నేలపై కూర్చుని లేదా నిలబడి అయినా సినిమా చూస్తామని, ఎంతటి రద్దీనైనా భరిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ హఠాత్ పరిణామంతో స్థానికంగా కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.




## రోమాంచకం

# ట్రైలర్ విడుదల




టాలీవుడ్ అగ్ర దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సమర్పణలో, 'మేమ్ ఫేమస్' చిత్రం ద్వారా యూత్‌లో విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న సుమంత్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న తాజా సినిమా 'రోమాంచకం' . భద్రకాళి పిక్చర్స్ మరియు ప్రణయ్ రెడ్డి వంగా సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి వేణుగోపాల్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సుమంత్ ప్రభాస్ సరసన అనంతిక సానిల్‌కుమార్ కథానాయకిగా నటిస్తుండగా, వాసుకి వైభవ్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 3న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కాబోతుండగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. కేవలం సాధారణ ప్రేమకథా చిత్రంగా కాకుండా, నేటి ఆధునిక కాలంలోని డేటింగ్ యాప్స్, రిలేషన్‌షిప్స్ మరియు ఊహించని మలుపులతో కూడిన యూత్ ఫుల్ రొమాంటిక్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు ట్రైలర్ చూస్తే స్పష్టమవుతోంది. ట్రైలర్‌లో సుమంత్ ప్రభాస్ తనదైన తెలంగాణ నేటివిటీ యాసతో పాటు, తన మార్క్ కామెడీ అండ్ ఎనర్జిటిక్ నటనతో మరోసారి యువతను ఆకట్టుకునేలా కనిపించారు. మొదట ఎంతో సరదాగా, క్యూట్‌గా సాగే ఈ లవ్ స్టోరీ ఆ తర్వాత ఇంటెన్స్ ఎమోషన్స్, ఊహించని గొడవలు మరియు ఉత్కంఠభరితమైన మలుపులతో ఎలా సాగిందనే అంశాలను ట్రైలర్‌లో ఎంతో ఆసక్తికరంగా చూపించారు. సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఈ చిత్రానికి ప్రెజెంట్‌గా వ్యవహరిస్తుండటంతో, ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మరియు ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.